

# పల్లె వెలుగు

తెలుగు జాతీయ దిన పత్రిక

అవినీతిపై నిఘా

RNI-APTEL/2012/46499

GST No.37ACDFM5465G1Z1

No: KNL/3`78(D)/2026`2028

పాండవగల్లు పెద్ద చెరువు సమస్యను పరిష్కరిస్తానని ఇచ్చిన హామీని నెరవేర్చండి



Published From : KURNOOL circulated at Nandyal,Srikakulam,VishakaPatanam,Vijayanagaram,East Godavari ,West Godavari, Krishna, Guntur,Prakasam, Nellore,Chittoor, Kurnool,Kadapa,Anantapuram, Hyderabad

ఎడిటర్ : ఎం. మహేష్ యాదవ్ సంపుటి -14 సంచిక - 212 పేజీలు - 08 వెల - 05/- బుధవారం 29-07-2026


# ఎల్ నినో ఉపద్రవాన్ని అధిగమించడం ఓ సవాల్: సీఎం

**తాగునీరు, పశుగ్రాసం కొరత రాకుండా ఏడాదికి సరిపడా ప్రణాళికలు ఉండాలని ఆదేశం**



**● ఎల్ నినో ఉపద్రవాన్ని సవాల్‌గా స్వీకరించాలని అధికారులకు సీఎం చంద్రబాబు పిలుపు ● ప్రతి పంటకు బీమా నమోదు బాధ్యత కలెక్టర్లదేనని స్పష్టం చేసిన ముఖ్యమంత్రి ● పరిస్థితిని ఎప్పటికప్పుడు పర్యవేక్షించేందుకు ప్రత్యేక కంట్రోల్ రూమ్ ఏర్పాటుకు సూచన ● ఎల్ నినోపై అవగాహనకు మంత్రులు, అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించాలని నిర్దేశం**

రాష్ట్రంపై ఎల్ నినో ప్రభావం తీవ్రంగా ఉండబోతోందన్న అంచనాల నేపథ్యంలో, ఈ ఉపద్రవాన్ని అధిగమించడం అధికార యంత్రాంగానికి ఒక పెద్ద సవాల్ అని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. ఈ కష్టకాలంలో రైతులకు అన్ని విధాలా అండగా నిలవాలని, వారికి సరైన సమాచారం అందిస్తూ నష్టపోకుండా చూడాలని అధికారులను ఆయన ఆదేశించారు. ఎల్ నినో కార్యాచరణ ప్రణాళిక (యాక్షన్ ప్లాన్) అమలులో ఎలాంటి నిర్లక్ష్యాన్ని సహించబోమని ఆయన హెచ్చరించారు. మంగళవారం సచివాలయంలో ఎల్ నినో ప్రభావం, ప్రభుత్వ చర్యలపై ముఖ్యమంత్రి ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు.

**ఎల్ నినో ఉపద్రవం..**

ఈ సమీక్ష సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ, "ఎల్ నినో ఉపద్రవాన్ని అధికార యంత్రాంగం మొత్తం ఒక సవాల్‌గా స్వీకరించి సమష్టిగా పనిచేయాలి. మంత్రి నుంచి క్షేత్రస్థాయి సిబ్బంది వరకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలి. వరదలు, తుపానుల సమయంలో ఎలాగైతే అప్రమత్తంగా ఉంటామో, అదే రీతిలో ఇప్పుడు కూడా పనిచేయాలి" అని స్పష్టం చేశారు. మార్కెట్ కమిటీలు, నీటి సంఘాల సభ్యులను ఈ అవగాహన కార్యక్రమాల్లో భాగస్వాములను చేయాలని సూచించారు. వాతావరణ పరిస్థితులు, పంటల అధ్యయనం కోసం వ్యవసాయ విశ్వవిద్యాలయ విద్యార్థుల సేవలను వినియోగించుకోవాలని చెప్పారు. రైతు భరోసా కేంద్రాల (ఆర్ఎస్కే) స్థాయిలో ఇంప్లిమెంటేషన్ కమిటీలు ఏర్పాటు చేసి, సిబ్బందిని కన్వీనర్లుగా నియమించాలని ఆదేశించారు. ఇలాంటి విపత్కర పరిస్థితుల్లో డెయిరీ, ప్రకృతి వ్యవసాయాన్ని ప్రోత్సహించాలని, మిగతాది 2లో

## హైదరాబాద్ పోలీసుల అదుపులో ట్రైనీ ఐపీఎస్ ఉదయ్ కృష్ణారెడ్డి!

- మహిళా ట్రైనీ ఐపీఎస్ ఫిర్యాదుతో కేసు నమోదు
- మిర్యాలగూడ వద్ద ట్రేస్ చేసి అత్తాపూర్ స్టేషన్‌కు తరలింపు
- ఆరోపణలు అవాస్తవమన్న ఉదయ్ రెడ్డి.. విచారణకు సహకరిస్తానని వెల్లడి



2

మహిళా ట్రైనీ ఐపీఎస్ పై లైంగిక వేధింపుల ఆరోపణలు ఎదుర్కొంటున్న ట్రైనీ ఐపీఎస్ అధికారి ఉదయ్ కృష్ణారెడ్డిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. మంగళవారం ఉమ్మడి నల్గొండ జిల్లా మిర్యాలగూడ సమీపంలో ఆయన్ను గుర్తించిన పోలీసులు, అనంతరం హైదరాబాద్‌లోని అత్తాపూర్ పోలీస్ స్టేషన్‌కు తరలించారు. హైదరాబాద్ శివరాంపల్లిలోని సర్దార్ వల్లభాయ్ పటేల్ జాతీయ పోలీస్ అకాడమీలో శిక్షణ పొందుతున్న ట్రైనీ ఐపీఎస్

## అట్టుడుకుతున్న పాక్ ఆక్రమిత కశ్మీర్.. 20 మంది మృతి


- పీఓకేలో లాంగ్ మార్చ్ సందర్భంగా హింస
- కనీసం 20 మంది మృతి, పలువురికి గాయాలు
- చర్చలు విఫలమవడంతో జేఏఏసీ ఆందోళన
- నిరసనకారులపై కాల్పుల ఆరోపణలు



పాక్ ఆక్రమిత కశ్మీర్ (పీఓకే)లో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. 'జాయింట్ అవామీ యాక్షన్ కమిటీ (జేఏఏసీ)' చేపట్టిన లాంగ్ మార్చ్ సందర్భంగా జరిగిన హింసలో కనీసం 20 మంది మృతి చెందారు. పలువురు తీవ్రంగా గాయపడ్డారు. వారిలో కొందరి పరిస్థితి విషమంగా ఉంది. దీంతో మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉందని సమాచారం. జేఏఏసీ మంగళవారం ఎక్స్‌లో చేసిన పోస్టు ప్రకారం.. లాంగ్ మార్చ్ బృందాలు రావల్‌కోట్‌కు చేరుకున్నాయి. ఇప్పటివరకు 19 మంది మిగతాది 2లో

## విద్యాశాఖ బాధ్యతలపై కేంద్రాన్ని నిలదీసిన రాహుల్

- కొత్త విద్యాశాఖ మంత్రి ప్రహ్లాద్ జోషిపై రాహుల్ గాంధీ ఆగ్రహం
- బిల్కిస్ బానో కేసు దోషుల విడుదలను జోషి గతంలో సమర్థించడమే కారణం
- రాహుల్ వ్యాఖ్యలను ఖండించిన బీజేపీ



కేంద్ర విద్యాశాఖ నూతన మంత్రిగా ప్రహ్లాద్ జోషి నియామకంపై ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. జోషిని రేపిస్టుల మద్దతుదారుడి అభివర్ణిస్తూ, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తీసుకున్న నిర్ణయాన్ని ఆయన తప్పుపట్టారు. బిల్కిస్ బానో కేసులో దోషుల విడుదలను గతంలో సమర్థించిన వ్యక్తికి కీలకమైన విద్యాశాఖను ఎలా అప్పగిస్తారని ఆయన ప్రశ్నించారు. మంగళవారం పార్లమెంట్ వెలుపల మీడియాతో మాట్లాడిన రాహుల్ గాంధీ, "నేరస్తులను సమర్థించే వ్యక్తి కంటే నీచమైన మిగతాది 2లో

## నేనే చర్చకు సిద్ధం!



**●డీఎస్సీ ఉపాధ్యాయ నియామక ప్రక్రియలో అక్రమాలు జరిగాయన్న పేర్ని నాని ● డీఎస్సీ అవకతవకలపై చర్చకు రావాలని లోకేశ్ కు సవాల్**

డీఎస్సీ ఉపాధ్యాయ నియామక ప్రక్రియలో భారీ అక్రమాలు జరిగాయంటూ మంత్రి నారా లోకేశ్ పై మాజీ మంత్రి, వైసీపీ నేత పేర్ని నాని తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. డీఎస్సీ అవకతవకలపై బహిరంగ చర్చకు రావలసిందిగా ఆయన లోకేశ్ కు సవాల్ విసిరారు. ఒకవేళ చర్చకు మిగతాది 2లో



## కష్టకాలంలో రైతులకు అండగా ఉండాలి

- ఎల్ నినో యాక్షన్ ప్లాన్ అమల్లో నిర్లక్ష్యాన్ని సహించను
- తాగునీటి సమస్య తలెత్తకూడదు
- ప్రతి పంటకు బీమా నమోదు చేయించే బాధ్యత కలెక్టర్లదే
- నిరంతరం మానిటరింగ్ చేసేలా ఎల్ నినో కంట్రోల్ రూమ్
- ఎల్ నినోపై క్షేత్ర స్థాయి అంచనాలు... ప్రణాళికలు ఉండాలి

అమరావతి, జులై 28: ఎల్ నినో కష్టకాలంలో రైతులను ఆదుకోవాలని... వారికి సరైన సమాచారాన్ని సహకారాన్ని అందిస్తూ అండగా నిలవాలని ముఖ్యమంత్రి చంద్రబాబు అధికారులను ఆదేశించారు. మంగళవారం రాష్ట్ర సచివాలయంలో ఎల్ నినో ప్రభావం, ప్రభుత్వ పరంగా తీసుకోవాల్సిన చర్యలు, మిగతాది 2లో

## 'ఇంటింటికి తెలుగుదేశం



2

**● రెండో రోజూ కొనసాగిన 'ఇంటింటికి తెలుగుదేశం 2026' కార్యక్రమం ● రాష్ట్రవ్యాప్తంగా 2.18 లక్షలకు పైగా ఇళ్లను సందర్శించిన టీడీపీ శ్రేణులు ● కుప్పంలో ప్రచారంలో చురుగ్గా పాల్గొన్న నారా భువనేశ్వరి ● ప్రభుత్వ పథకాలను ప్రజలకు వివరిస్తున్న టీడీపీ నాయకులు, కార్యకర్తలు ● టెక్నాలజీ సాయంతో కార్యక్రమ పురోగతిపై**

తెలుగుదేశం పార్టీ ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన 'ఇంటింటికి తెలుగుదేశం 2026' కార్యక్రమం రెండో రోజూ రాష్ట్రవ్యాప్తంగా ఉత్సాహంగా కొనసాగింది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేళ్లు పూర్తయిన సందర్భంగా చేపట్టిన ఈ కార్యక్రమంలో భాగంగా, మంగళవారం ఒక్కరోజే పార్టీ శ్రేణులు 2,18,619 ఇళ్లను సందర్శించాయి. ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు నేరుగా వివరించడమే లక్ష్యంగా ఈ కార్యక్రమం ముందుకు సాగుతోంది. టీడీపీ ఎమ్మెల్యేలు, నియోజకవర్గ ఇన్‌చార్జ్‌లు, రాష్ట్ర, జిల్లా స్థాయి నాయకులతో పాటు క్షేత్రస్థాయి కార్యకర్తలు ఈ కార్యక్రమంలో

## లీక్ నిందితులకు కఠిన శిక్షలు విధించాలి: సీఎం

హైదరాబాద్ :ప్రశ్న పత్రాల లీకేజీలకు కారణమైనవాళ్లను కఠినంగా శిక్షించాలని ముఖ్యమంత్రి ఏ రేవంత్ రెడ్డి డిమాండ్ చేశారు. పరీక్షలను ఆన్‌లైన్‌లో నిర్వహించినప్పుడు పెద్దగా సమస్యలు లేవని, ఆఫ్‌లైన్‌లోనే సమస్యలు వస్తున్నాయని అభిప్రాయపడ్డారు. మంగళవారం ఢిల్లీలో కేంద్ర మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్‌ను కలిసిన అనంతరం అక్కడే ఆయన విలేకరులతో మాట్లాడారు. అనుమతి లేకుండానే దేశంలో కోచింగ్ కేంద్రాలు పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తున్నాయని, అవి ప్రశ్నాపత్రాలు లీక్ అవ్వడానికి వేదికలుగా మారుతున్నాయని చెప్పారు. దీనిపై జాతీయ స్థాయిలో ఒక విధానాన్ని రూపొందించాల్సిన అవసరం ఉందన్నారు. యూనివర్సిటీల మీద ఆధిపత్యం చెలాయించాలనే ప్రయత్నాన్ని కేంద్ర ప్రభుత్వం మానుకోవాలని హెచ్చరించారు. విద్యను వీలైనంతవరకు రాష్ట్ర ప్రభుత్వ పరిధిలోనే ఉంచితే తప్పిదాలకు అవకాశం తక్కువగా ఉంటుందనీ, దీనిపై పార్లమెంట్‌లో చర్చ జరగాల్సి ఉందన్నారు. సభలో చర్చ జరిగితే రాహుల్ గాంధీ అన్ని అంశాలపై మాట్లాడతారని తెలిపారు. ప్రశ్నాపత్రాల లీకేజీల నివారణకు సంబంధించి కేంద్ర ప్రభుత్వం చేసే చట్టాన్ని మిగతాది 2లో



**● ప్రశ్నపత్రాల లీకేజీలపై కఠిన చర్యలు తీసుకోవాలని కేంద్రానికి విజ్ఞప్తి ● కోచింగ్ సెంటర్లపై దేశవ్యాప్త విధానం అవసరమన్న సీఎం ● విద్య రాష్ట్రాల పరిధిలోనే ఉండాలని స్పష్టీకరణ ● ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలపై కేసీఆర్ ప్రభుత్వాన్ని విమర్శించిన రేవంత్ ● ఇందిరమ్మ ఇండ్లు, ఉపాధి హామీ అంశాలపై కేంద్ర మంత్రితో చర్చ**

## ఫేస్‌బుక్, గూగుల్, ఎక్స్‌లకు కేంద్రం సమన్లు

2

# విద్యాశాఖ బాధ్యతలపై కేంద్రాన్ని నిలదీసిన రాహుల్

మరొకరు ఉండరు. ప్రహ్లాద్ జోషి నియామకం మన విద్యా వ్యవస్థకు, ప్రతి విద్యార్థికి అవమానకరం" అని వ్యాఖ్యానించారు. క్యాబినెట్‌లో ఇతర సమర్థులైన మంత్రులు ఉండగా, జోషినే ఎందుకు ఎంచుకున్నారో ప్రధాని సమాధానం చెప్పాలని ఆయన నిలదీశారు.

రాహుల్ సోదరి, కాంగ్రెస్ ఎంపీ ప్రియాంక గాంధీ వాద్రా సైతం లోక్‌సభలో ఇదే అంశాన్ని ప్రస్తావించారు. గర్భిణిపై అత్యాచారం చేసిన వారి విడుదలను సమర్థించిన వ్యక్తికి కీలక పదవి ఇవ్వడం ద్వారా దేశంలోని కోట్ల మంది విద్యార్థినులకు ప్రధాని ఎటువంటి సందేశం పంపుతున్నారని ఆమె ప్రశ్నించారు.

నీట్ పరీక్ష పత్రాల లీకేజీ ఆరోపణలపై కాక్రోచ్ జనతా పార్టీ (సీజేపీ) నిరసనల నేపథ్యంలో కేంద్ర మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ శనివారం రాజీనామా చేసిన విషయం తెలిసిందే. ఈ క్రమంలోనే ప్రహ్లాద్ జోషికి విద్యాశాఖ బాధ్యతలను అప్పగించారు. 2018లో గుజరాత్ ప్రభుత్వం బిల్కిస్ బానో కేసులో 11 మంది దోషులను విడుదల

చేయగా, అప్పట్లో కేంద్ర మంత్రిగా ఉన్న జోషి ఆ నిర్ణయాన్ని సమర్థించారు. దోషులు జైలులో సుదీర్ఘ కాలం గడిపారని, వారి ప్రవర్తన బాగుందని ఆయన పేర్కొనడం అప్పట్లో వివాదాస్పదమైంది. అయితే, 2024లో సుప్రీంకోర్టు ఈ విడుదలను రద్దు చేస్తూ తీర్పునిచ్చింది.

మరోవైపు, కాంగ్రెస్ విమర్శలను బీజేపీ తీవ్రంగా ఖండించింది. లోక్‌సభలో ప్రియాంక గాంధీ చేసిన వ్యాఖ్యలు వ్యక్తిత్వ హననం కిందకు వస్తాయని ఆరోపించింది. ట్రెజరీ బెంచీల నుంచి తీవ్ర నిరసనలు వ్యక్తమవడంతో, స్పీకర్ ఓం బిర్లా ఆమె ప్రసంగంలోని కొన్ని భాగాలను సభ రికార్డుల నుంచి తొలగించాలని ఆదేశించారు.

# అట్టుడుకుతున్న పాక్ ఆక్రమిత కశ్మీర్.. 20 మంది మృతి

వారిలో కొందరి పరిస్థితి విషమంగా ఉంది. దీంతో మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉందని



సమాచారం. జేఏఏసీ మంగళవారం ఎక్స్‌లో చేసిన పోస్టు ప్రకారం.. లాంగ్ మార్చ్ బృందాలు రావల్‌కోట్‌కు చేరుకున్నాయి. ఇప్పటివరకు 19 మంది మృతుల గుర్తింపును నిర్ధారించామని తెలిపింది. తలకు బుల్లెట్ గాయం అయిన మరో వ్యక్తి వద్ద గుర్తింపు పత్రాలు లేకపోవడంతో మొత్తం మృతుల సంఖ్య 20కి చేరిందని పేర్కొంది. పరిస్థితులు సాధారణమైన తర్వాత మరిన్ని వివరాలు వెల్లడిస్తామని తెలిపింది.

జేఏఏసీ, పాకిస్థాన్ అధికారుల మధ్య చర్చలు విఫలం కావడంతో ఈ లాంగ్ మార్చ్ చేపట్టారు. ఆదివారం మీర్‌పూర్ డివిజన్ నుంచి ప్రారంభమైన నిరసన ర్యాలీ సోమవారం ముజఫరాబాద్ వైపు సాగింది. మరోవైపు పాక్ భద్రతా బలగాలు శాంతియుత నిరసనకారులపై సోమవారం సాయంత్రం కాల్పులు, టియర్ గ్యాస్, భారీ బలప్రయోగానికి పాల్పడ్డాయని 'యునైటెడ్ కశ్మీర్ పీపుల్స్ నేషనల్ పార్టీ' (యూకేపీఎన్‌పీ) ఆరోపించింది. దీంతో పలువురు మృతి చెందగా, మరికొందరు గాయపడ్డారని పేర్కొంది.

ఈ ఘటనపై ఐక్యరాజ్యసమితి, అంతర్జాతీయ మానవ హక్కుల సంస్థలు వెంటనే జోక్యం చేసుకోవాలని యూకేపీఎన్‌పీ కోరింది. శాంతియుత నిరసనకారులపై కాల్పులు, అధిక బలప్రయోగాన్ని నిలిపివేయాలని పాకిస్థాన్‌పై ఒత్తిడి తీసుకురావాలని విజ్ఞప్తి చేసింది.

మరోవైపు పీఓకేలో జరుగుతున్న నిరసనలపై భారత విదేశాంగ శాఖ గత నెల స్పందించింది. అక్కడ పోలీసుల దౌర్జన్యాల్లో పలువురు మరణించారని, అనేక మంది గాయపడ్డారని పేర్కొంటూ పాకిస్థాన్‌ను అంతర్జాతీయ సమాజం జవాబుదారీగా నిలపాలని ఆశిస్తున్నట్లు విదేశాంగ శాఖ ప్రతినిధి రణధీర్ జైస్వాల్ తెలిపారు.

# లీక్ నిందితులకు కఠిన శిక్షలు విధించాలి: సీఎం రేవంత్ రెడ్డి

వీలైనంతవరకు రాష్ట్ర ప్రభుత్వ పరిధిలోనే ఉంచితే తప్పిదాలకు అవకాశం తక్కువగా ఉంటుందనీ, దీనిపై పార్లమెంట్‌లో చర్చ జరగాల్సి ఉందన్నారు. సభలో చర్చ జరిగితే రాహుల్ గాంధీ అన్ని అంశాలపై మాట్లాడతారని తెలిపారు. ప్రశ్నాపత్రాల లీకేజీల నివారణకు సంబంధించి కేంద్ర ప్రభుత్వం చేసే చట్టాన్ని చూసిన తర్వాత రాష్ట్రంలో ఏం చేయాలో నిర్ణయం తీసుకుంటామన్నారు. యూపీఎస్సీ విధానంలో తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్‌ను ప్రక్షాళన చేసి నియామకాలు చేపట్టడం వల్లే తాము రాష్ట్రంలో పారదర్శకంగా పరీక్షలను నిర్వహించామని వివరించారు. విద్యార్థులకు నష్టం వాటిల్లకుండా, వారికి నమ్మకం, విశ్వాసం కలిగించేలా పారదర్శకంగా పరీక్షలు నిర్వహిస్తున్నామన్నారు. గతంలో ఇంటర్ సహా పలు పరీక్షా పేపర్ల లీకేజీలతో సంబంధం ఉన్న గ్లోబరీనా వంటి సంస్థలపై ఆనాటి సీఎం కేసీఆర్ ఎలాంటి చర్యలు తీసుకోలేదనీ, దాని ఫలితంగా ఇప్పుడు ఆ అక్రమాలు సీబీఎస్ఈ పరీక్షల వరకు విస్తరించాయని విమర్శించారు. అలాంటి సంస్థల పట్ల కఠినంగా వ్యవహరించాల్సిన అవసరం ఉందన్నారు.

**క్షేత్రస్థాయి పరిశీలనకు రండి : కేంద్ర మంత్రికి సీఎం ఆహ్వానం**

ఇందిరమ్మ ఇండ్లు, ఉపాధి పనుల విషయంలో సమస్యలను కేంద్ర

మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ దృష్టికి తీసుకెళ్లామని, వాటి పరిష్కారానికి ఆయన సానుకూలంగా స్పందించారని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. తెలంగాణలో పరిస్థితుల పరిశీలనకు క్షేత్రస్థాయి పర్యటనకు రావాలని తాను కేంద్ర మంత్రిని ఆహ్వానించానని తెలిపారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ కు సంబంధించి గత కేసీఆర్ ప్రభుత్వం రూ. 8వేల కోట్లను బకాయిలను పెట్టి పోయిందని తెలిపారు. ఎలాంటి వసతులు లేకుండా, దొంగ లెక్కలు చూపించి ఫీజు రీయింబర్స్‌మెంట్ కొట్టేయాలనుకునే సంస్థలపై విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ విచారణ సాగుతోందని తెలిపారు. సక్రమంగా ఉన్నవాళ్లకు బకాయిలు చెల్లిస్తామని ఓ ప్రశ్నకు సీఎం బదులిచ్చారు. కేసీఆర్ పెట్టిన బకాయిలే తమకు భారంగా మారాయన్నారు. తాము ఫీజు రీయింబర్స్‌మెంట్ ఇవ్వడం లేదన్నట్లుగా, తమ ప్రభుత్వం కారణమన్నట్లుగా బీఆర్ఎస్ భ్రమలు కల్పించే ప్రయత్నం చేస్తోందని, దానికి బీజేపీ వంతపాడుతోందని ఆగ్రహం వ్యక్తం చేశారు.

?ఏపీలో కోరండి

కూటమి ప్రభుత్వం ఉన్న ఆంధ్రప్రదేశ్‌లో 100 శాతం ఫీజు రీయింబర్స్‌మెంట్ చేయించిన తర్వాత తెలంగాణలో డిమాండ్ చేస్తే బాగుంటుందని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి, రాష్ట్ర బీజేపీ అధ్యక్షులు కే రామచందర్‌రావు, ఆర్. కృష్ణయ్యలకు సీఎం రేవంత్‌రెడ్డి సూచించారు. గత ప్రభుత్వ బకాయిలే తమకు భారంగా మారాయని, అయినా అన్ని సమస్యల్ని పరిష్కరించే ప్రయత్నం

# హైదరాబాద్ పోలీసుల అదుపులో ట్రైనీ ఐపీఎస్ ఉదయ్ కృష్ణారెడ్డి!

మంగళవారం ఉమ్మడి నల్గొండ జిల్లా మిర్యాలగూడ సమీపంలో ఆయన్ను గుర్తించిన పోలీసులు, అనంతరం హైదరాబాద్‌లోని అత్తాపూర్ పోలీస్ స్టేషన్‌కు తరలించారు. హైదరాబాద్ శివరాంపల్లిలోని సర్దార్ వల్లభాయ్ పటేల్ జాతీయ పోలీస్ అకాడమీలో శిక్షణ పొందుతున్న ట్రైనీ ఐపీఎస్ అధికారిణి ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఈ నెల 18న అత్తాపూర్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదైంది. శిక్షణ సమయంలో ఉదయ్ కృష్ణారెడ్డి తనను లైంగికంగా వేధించాడని, దాడికి పాల్పడటంతో పాటు వెంబడించి బెదిరించాడని ఆమె తన ఫిర్యాదులో పేర్కొన్నారు. తనకు తెలియకుండా ప్రైవేట్ వీడియోలు తీసి, వాటిని తన భర్తకు పంపి బ్లాక్ మెయిల్ చేశారని కూడా ఆమె ఆరోపించారు. ఈ ఫిర్యాదు ఆధారంగా పోలీసులు భారతీయ న్యాయ సంహిత (బీఎన్ఎస్) కింద లైంగిక వేధింపులు, దాడి, వెంబడించడం, అక్రమ నిర్బంధం, క్రిమినల్ బెదిరింపులతో పాటు ఐటీ చట్టంలోని పలు సెక్షన్ల కింద ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. అనంతరం ఈ కేసు దర్యాప్తును హైదరాబాద్ ఉమెన్స్ సేఫ్టీ వింగ్‌కు బదిలీ చేశారు. ప్రస్తుతం డీసీపీ

లావణ్య నాయక్ జాదవ్ పర్యవేక్షణలో విచారణ కొనసాగుతోంది. తనపై నమోదైన ఎఫ్ఐఆర్‌ను రద్దు చేయాలని కోరుతూ ఉదయ్ రెడ్డి తెలంగాణ హైకోర్టును ఆశ్రయించగా, ఆయనకు మధ్యంతర రక్షణ కల్పించేందుకు న్యాయస్థానం నిరాకరించింది. మరోవైపు, తాను పరారీలో లేనని, అనారోగ్యంతో ఉన్న తన నానమ్మను చూసేందుకు ఆంధ్రప్రదేశ్‌లోని ప్రకాశం జిల్లా ఊళ్లపాలెం గ్రామానికి వెళ్లానని ఉదయ్ రెడ్డి మీడియాకు తెలిపారు. తనపై వచ్చిన ఆరోపణలన్నీ పూర్తిగా అవాస్తవమని, విచారణకు పూర్తిస్థాయిలో సహకరిస్తానని ఆయన పేర్కొన్నారు. ఈ కేసులో నమోదైన సెక్షన్లు, లభ్యమైన ఆధారాల ప్రకారం పారదర్శకంగా దర్యాప్తు జరుపుతామని రాజేంద్రనగర్ డీసీపీ శ్రీనివాస్ తెలిపారు. అన్ని కోణాల్లోనూ విచారణ చేపడతామని ఆయన స్పష్టం చేశారు. కాగా, అంతర్గత విచారణలో ప్రాథమికంగా తప్పు తేలడంతో జాతీయ పోలీస్ అకాడమీ ఇప్పటికే ఉదయ్ కృష్ణారెడ్డిని శిక్షణ నుంచి సస్పెండ్ చేసిన విషయం తెలిసిందే.

# 'ఇంటింటికి తెలుగుదేశం

రాష్ట్ర, జిల్లా స్థాయి నాయకులతో పాటు క్షేత్రస్థాయి కార్యకర్తలు ఈ కార్యక్రమంలో విస్తృతంగా పాల్గొన్నారు. ప్రభుత్వ పాలనలో అమలవుతున్న ప్రజా సంక్షేమ పథకాలు, మౌలిక వసతుల కల్పన, యువతకు ఉపాధి, రైతుల సంక్షేమానికి తీసుకుంటున్న చర్యలను ఇంటింటికీ వెళ్లి ప్రజలకు తెలియజేస్తున్నారు. రాష్ట్రవ్యాప్తంగా 1,875 క్లస్టర్లకు గాను 1,827 క్లస్టర్లలో, 8,750 యూనిట్లకు గాను 6,680 యూనిట్లలో ఈ కార్యక్రమం విజయవంతంగా జరిగినట్లు పార్టీ వర్గాలు వెల్లడించాయి. టీడీపీ అధినేత, ముఖ్యమంత్రి చంద్రబాబు అర్ధాంగి నారా భువనేశ్వరి సైతం ఈ కార్యక్రమంలో చురుగ్గా పాల్గొన్నారు. వరుసగా రెండో రోజు ఆమె కుప్పం నియోజకవర్గంలో పర్యటించి, స్థానిక ప్రజలను కలుసుకున్నారు. కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను, వాటి ద్వారా ప్రజలకు చేకూరుతున్న లబ్ధిని ఆమె వివరించారు. ఈ కార్యక్రమ పురోగతిని తెలుగుదేశం పార్టీ సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తుండటం గమనార్హం. నియోజకవర్గాల వారీగా కార్యక్రమ అమలును సమీక్షిస్తూ, మరింత సమర్థవంతంగా నిర్వహించేందుకు చర్యలు చేపడుతోంది. ప్రజల నుంచి మంచి స్పందన వస్తోందని, ప్రతి కుటుంబానికి ప్రభుత్వ ఫలాలను చేరవేసే వరకు ఈ కార్యక్రమాన్ని కొనసాగిస్తామని టీడీపీ నేతలు చెబుతున్నారు.

# ఫేస్‌బుక్, గూగుల్, ఎక్స్‌లకు కేంద్రం సమన్లు

సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్‌ల నియంత్రణ, వినియోగదారుల గోప్యత వంటి అంశాలపై కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించింది. ఇందులో భాగంగా మెటా (ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రామ్, వాట్సాప్), గూగుల్, ఎక్స్, స్నాప్‌చాట్ వంటి దిగ్గజ సంస్థలకు పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ సమన్లు జారీ చేసింది. ఆగస్టు 3న నిర్వహించనున్న పార్లమెంటరీ కమిటీ సమావేశానికి హాజరై, సంబంధిత అంశాలపై వివరణ ఇవ్వాలని సోషల్ మీడియా ప్రతినిధులను ఆదేశించింది. కమ్యూనికేషన్స్ అండ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ పార్లమెంటరీ కమిటీ ఛైర్మన్, బీజేపీ ఎంపీ నిశికాంత్ దూబే ఈ విషయాన్ని వెల్లడించారు. ఈ సమావేశానికి టెక్ కంపెనీల ప్రతినిధులతో పాటు కేంద్ర ఎలక్ట్రానిక్స్, ఐటీ మరియు హోం మంత్రిత్వ శాఖల ఉన్నతాధికారులు కూడా హాజరై కమిటీకి వివరాలు సమర్పిస్తారని ఆయన తెలిపారు. ప్రజల, ముఖ్యంగా మహిళలు, పిల్లలు, రైతుల సమాచార భద్రతకు తీసుకుంటున్న చర్యలతో పాటు, శాంతిభద్రతల పరిరక్షణకు ఎలాంటి భరోసా కల్పిస్తున్నారో వివరించాలని కంపెనీలను కోరినట్లు ఆయన పేర్కొన్నారు. ఇటీవల పరీక్ష పత్రాల లీకేజీ, సంస్కరణలపై ప్రధాని నరేంద్ర మోదీ మాట్లాడిన వీడియోను ఫేస్‌బుక్ కొద్దిసేపు తొలగించడం వివాదాస్పదమైన సంగతి తెలిసిందే. ఆ తర్వాత సాంకేతిక లోపం వల్లే ఈ పొరపాటు జరిగిందని మెటా వివరణ ఇచ్చింది. ఈ వివాదం మరియు విద్యార్థుల నిరసనల నేపథ్యంలో సోషల్ మీడియా వినియోగంపై విస్తృత చర్చ జరుగుతున్న తరుణంలో పార్లమెంటరీ కమిటీ సమన్లు జారీ చేయడం ప్రాధాన్యత సంతరించుకుంది.

# నేనే చర్చకు సిద్ధం: పేర్ని నాని

తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. డీఎస్సీ అవకతవకలపై బహిరంగ చర్చకు రావలసిందిగా ఆయన లోకేశ్ కు సవాల్ విసిరారు. ఒకవేళ చర్చకు ముఖ్యమంత్రి చంద్రబాబు వస్తే వైసీపీ నుంచి జగన్ వస్తారని... లోకేశ్ వస్తే స్వయంగా తానే ఎదుర్కొంటానని స్పష్టం చేశారు. డీఎస్సీ పేరుతో నిరుద్యోగ యువత జీవితాలతో కూటమి ప్రభుత్వం చెలగాటమాడుతోందని పేర్ని నాని ఆరోపించారు. ప్రభుత్వం దీనిని 'మెగా డీఎస్సీ' అని ప్రచారం చేసుకుంటున్నప్పటికీ, లోపల జరిగిన అక్రమాల వల్ల ఇది 'దగా డీఎస్సీ'గా మారిందని మండిపడ్డారు. మంత్రిగా లోకేశ్ విద్యాశాఖ బాధ్యతలను పక్కనబెట్టి మిగిలిన అన్ని శాఖల వ్యవహారాల్లో జోక్యం చేసుకుంటున్నారని విమర్శించారు. కొంచెమైనా నైతికత ఉంటే ఈ కుంభకోణానికి బాధ్యత వహిస్తూ లోకేశ్ వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. నిరుద్యోగులకు న్యాయం జరిగే వరకు, డీఎస్సీ అక్రమాలపై పూర్తిస్థాయి విచారణ జరిపించి మంత్రి పదవికి లోకేశ్ రాజీనామా చేసేంత వరకు తమ పోరాటం ఆగేది లేదని హెచ్చరించారు. చంద్రబాబు ప్రభుత్వం కేవలం తమ సొంత ప్రచార సాధనాలు, పత్రికల ప్రయోజనాల కోసమే పనిచేస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. అదే సమయంలో ఎమ్మెల్యే బొండా ఉమ మంత్రి పదవి కోసం తీవ్రంగా లాబీయింగ్ చేస్తున్నారంటూ చేశారు.

## ఎల్ నినో ఉపద్రవాన్ని అధిగమించడం ఓ సవాల్

ప్రతి పంటకు బీమా.. కలెక్టర్లదే బాధ్యత రైతులను ఆదుకునేందుకు పంటల బీమా కీలకమని చంద్రబాబు అన్నారు. ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన, వాతావరణ ఆధారిత పంటల బీమా పథకాల కింద నమోదు ప్రక్రియ జూలై 31తో ముగియనుండగా, వరికి ఆగస్టు 15 వరకు గడువు ఉందని అధికారులు తెలిపారు. ఇప్పటివరకు 6.30 లక్షల హెక్టార్లలో పంటలు బీమా పరిధిలోకి వచ్చాయని వివరించారు. దీనిపై సీఎం స్పందిస్తూ.. "రాష్ట్రంలో సాగైన ప్రతి పంటకు కచ్చితంగా బీమా చేయించాలి. ఒక్క పంట నమోదు కాకపోయినా దానికి సంబంధిత జిల్లా కలెక్టర్లే పూర్తి బాధ్యత వహించాలి" అని తీవ్రంగా హెచ్చరించారు. అదేవిధంగా, రాష్ట్రంలో ఎక్కడా తాగునీటి సమస్య తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పశుగ్రాసం కొరత లేకుండా చూడాలన్నారు. పర్యవేక్షణకు ప్రత్యేక కంట్రోల్ రూమ్ ఎల్ నినో ప్రభావాన్ని ఎప్పటికప్పుడు పర్యవేక్షించేందుకు రాష్ట్రస్థాయిలో ఒక ప్రత్యేక కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయాలని చంద్రబాబు ఆదేశించారు. "ఈ కంట్రోల్ రూమ్ ద్వారా వచ్చే డేటాను నిరంతరం విశ్లేషించాలి. ఆ విశ్లేషణల ఆధారంగా రైతులకు అవసరమైన సూచనలను రైతు భరోసా కేంద్రాల

# కష్టకాలంలో రైతులకు అండగా ఉండాలి

ఎల్ నినో ప్రభావం, ప్రభుత్వ పరంగా తీసుకోవాల్సిన చర్యలు, రైతుల్లో కల్పించాల్సిన అవగాహనపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సమీక్షించారు. ఎల్ నినో ప్రభావం ఏ మేరకు ఉంటుంది... దీనికి సంబంధించిన యాక్షన్ ప్లాన్ వంటి అంశాలను సీఎం చంద్రబాబుకు అధికారులు వివరించారు. జూలై నెలలో 69 శాతం లోటు వర్షపాతం నమోదైనట్లు అధికారులు తెలిపారు. వచ్చే మూడు నెలల్లో సరాసరి 35 నుంచి 40 శాత మేర లోటు వర్షపాతం నమోదయ్యే అవకాశం ఉందన్న అధికారులు... జూన్ -- నవంబర్ మధ్య 844 మి.మీ వర్షపాతం నమోదు కావాల్సి ఉండగా 551 మి.మీ మాత్రమే నమోదయ్యే అవకాశం ఉందని వివరించారు. అంచనాలకు మించి ఎల్‌నినో ప్రభావం ఉండబోతోందని అధికారులు తెలిపారు. ప్రస్తుతానికి ఉన్న అంచనాల ప్రకారం అన్ని జిల్లాల్లోనూ ఎల్‌నినో ప్రభావం చూపిస్తోందని, ఎక్కువగా పశ్చిమ గోదావరి, ప్రకాశం, అన్నమయ్య, కృష్ణా, కడప జిల్లాల్లో వర్షాభావ పరిస్థితులు నెలకొంటాయని అధికారులు చెప్పారు. 2.78 లక్షల హెక్టార్లలో పత్తి, 1.07 లక్షల హెక్టార్లలో వరిపై ప్రభావం చూపిస్తుందని అధికారులు తెలిపారు. శ్రీకాకుళం జిల్లా పరిధిలోనే వరి పంటకు ఎక్కువ నష్టం వాటిల్లే అవకాశం ఉందని ముఖ్యమంత్రికి వివరించారు. వంశధార నుంచి జలాలు అందుబాటులోకి వస్తే వాటిని సద్వినియోగం చేసుకుంటూ పంటలను కాపాడాలని సీఎం సూచించారు. రాష్ట్రంలో 122 హై రిస్క్ మండలాలను గుర్తించామని అధికారులు సీఎంకు వివరించడంతో... హై రిస్క్ మండలాల్లో బోరు ఆధారంగా పంటలను కాపాడుకునే అంశాన్ని పరిశీలించాలని ఆదేశించారు. ఆగస్ట్ 3 నుంచి అవగాహన కార్యక్రమాలు, వరికి ప్రత్యామ్నాయ పంటలపై దృష్టి, అత్యవసర విత్తన ప్రణాళికను రూపొందించినట్లు అధికారులు తెలిపారు. కంది, ఆముదం, మినుము పంటలను ఇప్పటికే కొందరు ప్రత్యామ్నాయ పంటలుగా వేస్తున్నారని చెప్పారు. ఫసల్ బీమా యోజన, వాతావరణ ఆధారిత పంటల బీమా పథకం కింద ఈ నెల 31వ తేదీ వరకు నమోదు ప్రక్రియ కొనసాగిస్తున్నామని... అయితే వరి పంటకు ఆగస్ట్ 15 వరకు సమయం ఉందని అధికారులు వివరించారు. ఇప్పటి వరకు 6.30 లక్షల హెక్టార్ల మేర పంటలను బీమాలో నమోదు చేశామని అధికారులు తెలిపారు. దీనిపై ముఖ్యమంత్రి స్పందిస్తూ... వేసిన ప్రతి పంటకు బీమా నమోదు చేయాల్సిందేనని... ఏ పంటకైనా బీమా నమోదు చేయకపోతే... దానికి కలెక్టర్లే బాధ్యత వహించాలని ముఖ్యమంత్రి హెచ్చరించారు. అలాగే తాగునీటి సమస్య ఉత్పన్నం కాకుండా చూసుకోవాలని సీఎం చంద్రబాబు ఆదేశించారు. పశుగ్రాసానికి ఇబ్బంది లేకుండా చర్యలు చేపట్టినట్లు అధికారులు వివరించారు. 5 నెలలకు సరిపడా 286.30 లక్షల మెట్రిక్ టన్నుల పశుగ్రాసం అందుబాటులో ఉంచామని అధికారులు చెప్పారు. అయితే 5 నెలలకు సరిపడా పశుగ్రాసం సిద్దం చేసుకుంటే సరిపోదని... ఎల్ నినో ప్రభావం ఏడాది పొడవునా కన్పించే సూచనలు ఉండడంతో ఏడాదికి అవసరమైన పశు గ్రాసాన్ని అందుబాటులో ఉంచుకునేలా చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారు.

**లిఎల్ నినోపై ప్రతివారం నివేదికలులి**

ఈ సమీక్ష సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు మాట్లాడుతూ..."ఎల్ నినో ప్రభావాన్ని ఎప్పటికప్పుడు పర్యవేక్షించేందుకు కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసుకోవాలి. వరదలు, తుఫాన్లు వచ్చినప్పుడు ఎలా మానిటర్ చేశారో... అదే విధంగా ఎల్ నినో అంశాన్ని మానిటర్ చేయాలి. పరిస్థితిని ఎప్పటికప్పుడు అంచనా వేయాలి... వచ్చిన డేటాను విశ్లేషించాలి.. విశ్లేషించిన డేటా ఆధారంగా సూచనలివ్వాలి.. వాటిని క్షేత్రస్థాయిలో అమలు చేసేలా రైతు సేవా కేంద్రాల సిబ్బందిని అప్రమత్తం చేయాలి. ఏయే ల్యాండ్ పార్శిళ్లల్లోని పంటలకు ఇబ్బందులో గమనించాలి. అక్కడ బోర్లు ఏమైనా అందుబాటులో ఉన్నాయా..? అనే సమాచారంతో రైతులకు సరైన గైడెన్స్



ఇచ్చేలా వ్యవస్థలను ఉపయోగించుకోవాలి. అలాగే సదురు ప్రాంతంలో భూగర్భ జలాల పరిస్థితిని కూడా తెలుసుకోవాలి. ఈ సమాచారానికి అనుగుణంగా రైతు సేవా కేంద్రాల ద్వారా ఆ ల్యాండ్ పార్శిళ్లకు చెందిన రైతులకు సరైన గైడెన్స్ ఇచ్చేలా అధికారులు కృషి చేయాలి. ఎల్ నినో ప్రభావం ఏ స్థాయిలో ఉండబోతోందనేది రైతులకు ముందుగానే చెప్పాలి. రైతులకు సరైన సమాచారం అందించగలిగితే... పెట్టుబడి వృధా కాదు"అని ముఖ్యమంత్రి అన్నారు.

**ఎల్ నినో ఉపద్రవాన్ని అధిగమించడం ఓ సవాల్**

"ఇక పశుగ్రాసం విషయంలో ఎలాంటి ఇబ్బందులు రాకూడదు. పశువులకు దాణా కొరత ఉండకూడదు. పాల ఉత్పత్తి ఎంత మాత్రమూ తగ్గడానికి వీల్లేదు. ఈ మేరకు వీబీజీ రామ్ జీ పథకాన్ని ఎల్ నినోలో పూర్తిగా వినియోగించుకోవాలి. అలాగే ఉద్యాన పంటలకు జీ రామ్ జీ నిధులను వాడుకోవచ్చు. ఎల్ నినో ఉపద్రవాన్ని అధికార యంత్రాంగం ఓ సవాల్ గా తీసుకుని పని చేయాలి. మార్కెట్ కమిటీలు, నీటి సంఘాల సభ్యులను ఎల్ నినో అవగాహన కార్యక్రమాల్లో భాగస్వాములను చేయాలి. పరిస్థితులను అంచనా వేసేందుకు... రైతులకు సూచనలు చేసేందుకు.. అలాగే వాతావరణ పరిస్థితులను.. పంటలను అధ్యయనం చేసేందుకు వ్యవసాయ యూనివర్శిటీ విద్యార్థుల సేవలను వినియోగించుకోవాలి. ఈ మేరకు ఆర్ఎస్కే సిబ్బందిని కన్వీనర్లుగా నియమించుకుని కార్యాచరణ అమలు కమిటీలను ఏర్పాటు చేసుకోవాలి. మంత్రి మొదలుకుని అధికార యంత్రాంగం మొత్తం క్షేత్ర స్థాయిలో పర్యటనలు చేస్తూ ఉండాలి. ఎల్ నినో వంటి ఉత్పాతాలు సంభవించిన సందర్భాల్లో డెయిరీ, ప్రకృతి వ్యవసాయాన్ని ప్రోత్సహించాలి. ఎల్ నినో యాక్షన్ ప్లాన్ అమలు చేసే విషయంలో శాఖల మధ్య సమన్వయం తప్పకూడదు. కూరగాయల ధరలు సహా నిత్యావసరాలు ధరలు పెరగకుండా చర్యలు తీసుకోవాలి. మొబైల్ రైతు బజార్లను జిల్లాకొకటి చొప్పున ఏర్పాటు చేయాలి. వీటిని రైతులు లేదా డ్వాక్రా మహిళలకు అందించాలి"అని సీఎం చంద్రబాబు సూచించారు. ఈ సమీక్షకు మంత్రి అచ్చెన్నాయుడు, వ్యవసాయ శాఖ సహా వివిధ శాఖల ఉన్నతాధికారులు, వ్యవసాయ శాస్త్రవేత్తలు హాజరయ్యారు

## కారును ఢీకొన్న టిప్పర్.. తప్పిన పెను ప్రమాదం





మహానంది, పల్లె వెలుగు :-మహానంది మండల గాజులపల్లె గ్రామ సమీపంలోని డాక్టర్ శైలేంద్ర రెడ్డి గోడెం వద్ద పార్కింగ్ చేసి ఉన్న కారును టిప్పర్ ఢీకొంది. మంగళవారం నేషనల్ హైవే రోడ్డుకు మట్టి తరలిస్తు నిలిపి ఉన్న కారును టిప్పర్ అతి వేగంతో ఢీ కొట్టిందని స్థానికులు తెలిపారు. ఈ ప్రమాదంలో కారు ముందు భాగం పూర్తిగా ధ్వంసమైంది. ఆ సమయంలో ఎవరూ లేకపోవడంతో పెను ప్రమాదం తప్పింది. దీంతో టిప్పర్ డ్రైవర్ పరారయ్యారని తెలిపారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసుకొని విచారణ చేపట్టామని మహానంది ఎస్ఐ ఎన్. రామ్మోహన్ రెడ్డి తెలిపారు.

## గాజులపల్లెలో వర్షాలు కురవాలని అమ్మవార్లకు బోనాలు



మహానంది, పల్లె వెలుగు మహానంది మండలం గాజులపల్లె గ్రామంలోని సుంకులమ్మ, దుర్గమ్మ, మారెమ్మ, పెద్దమ్మ ఆలయాల్లోని అమ్మ వార్లకు బోనాలు సమర్పించారు. మంగళవారం ఆషాడ మాసం పురస్కరించుకొని ఎస్సీ కాలనీకి చెందిన మహిళలు భక్తిశ్రద్ధలతో బోనాలు ఎత్తుకొని కుటుంబ సమేతంగా ఆలయాలకు చేరుకొన్నారు.అనంతరం అమ్మవార్లకు బోనాలు, ప్రసాదాలను సమర్పించుకున్నారు. వర్షాలు కురవాలని, పంటలు సమృద్ధిగా పండాలని వేడుకున్నారు. పూజారులు ప్రత్యేక పూజలను నిర్వహించి అమ్మవార్ల తీర్థప్రసాదాలను వితరణ చేశారు.

## ఆరుతడి పంటలను వేసుకోవాలి:ఏవో






మహానంది, పల్లె వెలుగు ఎల్నినో ప్రభావం నేపథ్యంలో రైతులు ఆరుతడి పంటలు వేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి బి.నాగేశ్వర రెడ్డి సూచించారు. మంగళవారం మహానంది మండలంలోని నందిపల్లె, మసీదుపురం గ్రామాల్లో పొలం పిలోస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ఏవో మాట్లాడుతూ..ప్రస్తుతం సూపర్ ఎల్నినో ప్రభావం నేపథ్యంలో వర్షా బావ పరిస్థితులు ఉన్నాయని, ఆగస్టు, సెప్టెంబర్ మాసాలలో ఈ ప్రభావం చాలా అధికంగా ఉంటుందన్నారు.ఖరీఫ్ సీజన్లో వరి పంట వేయరాదని తెలిపారు.వరికి ప్రత్యామ్నాయంగా మినుము, పెసర, ఆముదం, నువ్వులు, కొర్ర, సజ్జ లాంటి ఆరుతడి పంటలను వేసుకోవాలన్నారు. మొక్కజొన్న, మినుము, అరటి పంటలు వేసిన రైతులు ఈనెల 31వ లోగా పంట బీమా చేయించుకోవాలని, వరి పంట వేసిన రైతులు ఆగస్టు 15వ లోగా పంట బీమా చేయించుకోవాలని తెలిపారు. రైతులు వేసిన పంటలను సంబంధిత రైతు సేవ కేంద్ర సిబ్బందిని కలిసి వెంటనే పంట నమోదు చేయించుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ అధికారులు చంద్రశేఖర్, భారతి, రైతులు పాల్గొన్నారు.

## రెండేళ్ల పాలనపై టి డి పి డోర్ టు ప్రోగ్రాం



సిరివెళ్ల పల్లె వెలుగు జూలై 28: సిరివెళ్ల మండల పరిధిలోని కోటపాడు గ్రామంలో తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు చంద్రబాబు నాయుడు, ఆళ్లగడ్డ శాసన సభ్యురాలు అఖిలమ్మ ఆదేశాలతో మంగళవారం రోజు డోర్ టు డోర్ కార్యక్రమాన్ని నిర్వహించారు. 70వ బూతు పరిధిలో ప్రజలకు సంక్షేమ కార్యక్రమాల గురించి వివరిస్తూ, కూటమి ప్రభుత్వం సంక్షేమ విజయాల గురించి,రెండు ఏళ్ల నమ్మకం అభివృద్ధి సంక్షేమం పై డోర్ టు డోర్ కార్యక్రమాన్ని చేపట్టారు. కార్యక్రమంలో భాగంగా ప్రజలతో మమేకమవుతు ఎలాంటి సమస్యలు ఉన్నా ప్రజలు మా దృష్టికి తీసుకువస్తే మేము ఎమ్మెల్యే గారైన అఖిలమ్మ దృష్టికి తీసుకుపోయి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని ప్రజలకు తెలియజేశారు. కార్యక్రమంలో 70 బూతు ఇంచార్జి కేడం సుబ్బారావు తెలుగుదేశం పార్టీ నాయకులు నీటి సంఘం అధ్యక్షులు చిలుకల రాంపుల్లయ్య, కోకన్వీనర్ చిలుకల లక్ష్మీనారాయణ,పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయడం జరిగింది.

# ప్రజా సంక్షేమమే కూటమి ధ్యేయం

### --టిడిపి యువ నాయకులు సిద్ధార్థ నాయుడు





ఆదోని రూరల్ పల్లె వెలుగు ఆదోని పట్టణంలో కూటమి ప్రభుత్వ రెండేళ్ల పాలన సందర్భంగా డోర్ టు డోర్ ప్రచార కార్యక్రమంలో యువ నాయకులు సిద్ధార్థ నాయుడు పాల్గొన్నారు. పట్టణంలోని 41 వ వార్డులో రెండేళ్ల పాలన విజయోత్సవాల సందర్భంగా చేపట్టిన డోర్ టు డోర్ ప్రచార కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమం ఆదోని నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జ్, మాజీ శాసనసభ్యులు మీనాక్షి నాయుడు ఆదేశాల మేరకు జరిగింది. టిడిపి సీనియర్ నాయకులు ఉమాపతి నాయుడు కుమారుడు యువ నాయకుడు సిద్ధార్థ నాయుడు ఈ కార్యక్రమంలో పాల్గొని ఇంటింటికీ వెళ్లి ప్రజలను కలుసుకున్నారు.ఈ సందర్భంగా యువ నాయకుడు సిద్ధార్థ నాయుడు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన గత రెండు సంవత్సరాల్లో ప్రజా సంక్షేమం, అభివృద్ధి, పారదర్శక పాలనకు అత్యంత ప్రాధాన్యత ఇచ్చిందన్నారు. ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేస్తూ ప్రతి వర్గానికి మేలు జరిగేలా ప్రభుత్వం కృషి చేస్తోందని తెలిపారు.ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించేందుకు ఈ డోర్ టు డోర్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని చెప్పారు. ప్రజల నుంచి కూటమి ప్రభుత్వానికి విశేష ఆదరణ లభిస్తోందని, ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలపై ప్రజలు సానుకూలంగా స్పందిస్తున్నారని పేర్కొన్నారు.రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో రాష్ట్రం అభివృద్ధి పథంలో ముందుకు సాగుతోందని, ఇదే ఉత్సాహంతో ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించేందుకు కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని సిద్ధార్థ నాయుడు తెలిపారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు జిందే శంకర్, యువరాజ్, శ్రీరాములు, హుసేని, నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

### పాండవగల్లు పెద్ద చెరువు సమస్యను

# పరిష్కరిస్తానని ఇచ్చిన హామీని నెరవేర్చండి

### --పాండవగల్ ప్రజల నిరసన



ఆదోని రూరల్ పల్లె వెలుగు పాండవగల్లు పెద్ద చెరువు సమస్యను పరిష్కరిస్తానని యువగళం పాదయాత్రలో హామీ ఇచ్చిన నారా లోకేష్ బాబు మా పెద్ద చెరువు సమస్యను పరిష్కరించాలని కోరుతూ ఆదోని మాధవరం రోడ్డుపై పాండవగల్లు దగ్గర ప్రజలతో కలిసి నిరసన తెలియజేయడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ మండల కార్యదర్శి లింగన్న మాట్లాడుతూ గత 13 సంవత్సరాలుగా హైకోర్టులో పెండింగ్లో ఉన్న పాండవగల్ పెద్ద చెరువు సమస్యను అధికారంలోకి వచ్చిన వెంటనే పరిష్కరిస్తానని హామీ ఇచ్చిన నారా లోకేష్ బాబు బుధవారం ఆదోనికి వస్తున్న సందర్భంగా మా సమస్యపై స్పష్టమైన హామీ ఇచ్చి సమస్యను పరిష్కరించాలని కోరుతూ సిపిఎం పార్టీ పాండవగల్ గ్రామ శాఖల ఆధ్వర్యంలో నిరసన తెలియజేశారు. మీరు గతంలో ఇచ్చిన హామీని నిలబెట్టుకోకపోతే రాబోయే కాలంలో తగిన గుణపాఠం చెబుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు కే మారయ్య, పి .ఈరన్న, మాజీ వైస్ సర్పంచ్ జే.తిక్కయ్య, రామాంజనేయ, కే హనుమంతు, సిపిఎం పార్టీ మండల కార్యదర్శి వర్గ సభ్యులు జే రామాంజనేయులు, మండల నాయకులు కే.పాండురంగ, శాఖా కార్యదర్శులు కే గోవిందు, అనీఫ్ బాషా, నర్సిరెడ్డి భీమాంజనేయులు, తాయప్ప, తాయన్న హనుమంత రెడ్డి, కొండయ్య, రమేష్, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు కె.హుసేని, డీజే నర్సిరెడ్డి, మంజు, పాండవగల్ గ్రామ విద్యా కమిటీ చైర్మన్ ూ. తాయన్న డివైఎఫ్ఐ సీనియర్ నాయకులు ఎస్ రామంజీనేయులు, గ్రామ అధ్యక్ష కార్యదర్శులు కె. వీరేష్, కె .వీరంజి, మండల నాయకులుమోహన్ రెడ్డి, గ్రామ నాయకులు భాస్కర్, ం.తాయాన్న, కే రామకృష్ణ అన్వర్ భాష తదితరులు పాల్గొన్నారు.

# పీజీఆర్ఎస్ ఫిర్యాదుపై బుడగ

## జంగాల కాలనీలో పర్యటించిన జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి.

**☛గర్భిణులు, చిన్నారుల కోసం వెంటనే అంగన్‌వాడీ కేంద్రం ఏర్పాటు చేయాలని కలెక్టర్ ఆదేశం.**

**☛కాలనీవాసుల సమస్యలను క్షేత్రస్థాయిలో పరిశీలించిన జిల్లా కలెక్టర్.**

**☛పాఠశాల, రోడ్లు, డ్రైనేజీ, స్మశాన వాటిక సమస్యల పరిష్కారానికి అధికారులకు ఆదేశాలు.**







పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో. ప్రజా సమస్యల పరిష్కారానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తూ, పీజీఆర్ఎస్‌లో అందిన ఫిర్యాదు మేరకు జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మంగళవారం నంద్యాల పట్టణంలోని బుడగ జంగాల కాలనీని సందర్శించి స్థానికుల సమస్యలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. సోమవారం నిర్వహించిన పీజీఆర్ఎస్ కార్యక్రమంలో కాలనీవాసులు తమ ప్రాంతంలో అంగన్‌వాడీ కేంద్రం లేకపోవడంతో గర్భిణులు, బాలింతలు, చిన్నారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు వినతిపత్రం సమర్పించగా, కలెక్టర్ ఇచ్చిన హామీ మేరకు నేరుగా కాలనీకి వెళ్లి పరిస్థితులను పరిశీలించారు. ఈ సందర్భంగా వెంటనే ఐసీడీఎస్ శాఖ ఆధ్వర్యంలో అంగన్‌వాడీ కేంద్రాన్ని ప్రారంభించి, అర్హులైన గర్భిణులు, బాలింతలు, చిన్నారులందరినీ నమోదు చేసి ప్రభుత్వ సేవలు అందుబాటులోకి తీసుకురావాలని కలెక్టర్ స్త్రీ శిశు సంక్షేమ అధికారిని ఆదేశించారు.

అనంతరం కాలనీలోని మున్సిపల్ ప్రాథమిక పాఠశాలను కలెక్టర్ సందర్శించారు. ప్రస్తుతం అద్దె భవనంలో 104 మంది విద్యార్థులతో పాఠశాల నిర్వహణ జరుగుతున్న పరిస్థితిని పరిశీలించారు. విద్యార్థులు, ఉపాధ్యాయులు, స్థానికులతో మాట్లాడి పాఠశాల ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. పాఠశాలకు శాశ్వత పరిష్కారం కల్పించే దిశగా అవసరమైన చర్యలు చేపడతామని కలెక్టర్ తెలిపారు. ఈ సందర్భంగా స్థానికులు రోడ్లు, డ్రైనేజీ, స్మశాన వాటికకు దారి, పాఠశాల, అంగన్‌వాడీ కేంద్రం ఏర్పాటుకు భూమి కేటాయింపు తదితర సమస్యలను కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. కొన్నేళ్లుగా పరిష్కారం కోసం ఎదురుచూస్తున్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు. ప్రజల వినతులపై స్పందించిన కలెక్టర్, సమస్యలన్నింటినీ ప్రాధాన్యత క్రమంలో పరిష్కరిస్తామని తెలిపారు. పాఠశాల, అంగన్‌వాడీ కేంద్రాలకు అవసరమైన భూమి కేటాయింపు అంశంపై తగు చర్యలు తీసుకుంటామన్నారు. స్మశాన వాటికకు వెళ్లే మార్గాన్ని అభివృద్ధి చేసి అవసరమైన లెవలింగ్ పనులు చేపడతామని తెలిపారు. ఆక్రమణలు లేదా ఇతర అడ్డంకులు ఉన్నచోట వాటిని తొలగించి ప్రజలకు అనుకూలంగా మౌలిక వసతులు కల్పించేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. అలాగే రోడ్లు, డ్రైనేజీ సమస్యలను కూడా దశలవారీగా పరిష్కరించాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు. మున్సిపల్ కమిషనర్ శేషన్న, డీఈఓ జనార్ధన్ రెడ్డి, పీడీ ఐసీడీఎస్ పిడి లీలావతి తదితరులు కలెక్టర్ వెంట ఉన్నారు.

# అంగన్వాడీల సమస్యల పరిష్కారం కొరకు జూలై 31న కలెక్టర్ కార్యాలయం దగ్గర జరిగే ధర్నా కార్యక్రమాన్ని జయప్రదం చేయండి:-CITU

సిఐటియు ఆధ్వర్యంలో అంగన్వాడీలకు కనీస వేతనాలు,పెన్షన్,పిఎఫ్ సామాజిక భద్రతా సౌకర్యాలు కల్పించాలని మరింత పని భారం



పెంచే నవ చేతన యాప్ ను రద్దు చేయాలని తదితర సమస్యల పరిష్కారం కొరకు జూలై 31న జిల్లా కలెక్టర్ కార్యాలయం దగ్గర జరిగే ధర్నా కార్యక్రమం లో పాల్గొని జయప్రదం చేయాలని సిఐటియు పట్టణ కార్యదర్శి టి.శివరాం,ఏపీ అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ డోన్ ప్రాజెక్టు నాయకురాలు సుమలత అంగన్వాడీలకు పిలుపునిచ్చారు.ఈ మేరకు మంగళవారం స్థానిక ఐసిడిఎస్ కార్యాలయం నందు సిడిపిఓ శంషాద్ బేగం గారికి వినతిపత్రం అందజేశారు అనంతరం వారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఐసిడిఎస్ ఏర్పడి 50 సంవత్సరాలు పూర్తి అయినా నేటికీ అంగన్వాడీలను కార్మికులుగా గుర్తించలేదని గుజరాత్ హైకోర్టు అంగన్వాడీలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని,వర్కర్ కు 24,800,హెల్పర్ కు 20,300 ఇవ్వాలని, 2022లో సుప్రీంకోర్టు గ్రాట్యూటీ అమలు చేయాలని ఇచ్చిన తీర్పులు ఇప్పటివరకు అమలు చేయలేదన్నారు. రాష్ట్రంలో 2019 నుండి వేతనాలు పెరగలేదని,42 రోజుల చారిత్రాత్మక సమ్మె సందర్భంగా 2024 జూలై నెలలో వేతనాలు పెంచుతామని మినిట్స్ ఇచ్చినా రాష్ట్ర ప్రభుత్వం దానిని అమలు చేయడం లేదన్నారు.రిటైర్డ్ అయిన అంగన్వాడీలకు గ్రాట్యూటీ చట్టం ప్రకారం అమలు చేస్తామని నిధులు కేటాయించడం సంతోషకరమని అయితే సర్వీసును బట్టి రిటైర్మెంట్ బెనిఫిట్స్ కాకుండా వర్కర్ కు లక్ష,హెల్పర్ కు 40 వేలు అకౌంట్లో వేస్తున్నారని చనిపోయిన వారికి మధ్యలో మానుకున్న వారికి ఏ తేదీ నుండి గ్రాట్యూటీ చట్టం అమలు అవుతుందో నిర్దిష్టమైన సర్కులర్ ఇవ్వాలన్నారు.రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు పూర్తి అయిందని నేటికీ ఇచ్చిన హామీ ప్రకారం వేతనాలు పెంచలేదని హెల్పర్ల ప్రమోషన్లలో రాజకీయ జోక్యం వలన అనేకమంది ప్రమోషన్లు కోల్పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.కొత్తగా ప్రమోషన్లకు 5 సంవత్సరాల సీనియార్టీ పెట్టారని ఇంకా 1800 మినీ సెంటర్లు మెయిన్ సెంటర్లుగా అప్ గ్రేడ్ కాలేదని ఉన్న యాప్ ల వలన ఫ్రీ స్కూల్ దెబ్బతింటుందని కొత్తగా నవ చేతన యాప్ వలన మరింత పని భారం పెరిగి మానసిక ఇబ్బందులకు గురవుతున్నారన్నారు.టిఏ బిల్లులు రెగ్యులర్ గా ఇవ్వడంలేదని 2023లో నెలకు ఒక టిఏ బిల్లు ఇస్తామని ప్రభుత్వం ఒక జీవో ఇచ్చిందని అది కూడా అమలు కావడం లేదని ఇప్పటికైనా ప్రభుత్వం అంగన్వాడీల సమస్యలు పరిష్కరించాలని కనీస వేతనాలు 26000 ఇవ్వాలని,పెన్షన్,పిఎఫ్ వంటి సామాజిక భద్రత సౌకర్యాలు అమలు చేయాలని,పెండింగ్ లో ఉన్న మినీ సెంటర్లను మెయిన్ సెంటర్లుగా అప్ గ్రేడ్ చేయాలని,హెల్పర్ల ప్రమోషన్ కి 5 సంవత్సరాల సీనియార్టీని రద్దు చేయాలని,సంక్షేమ పథకాలు అమలు చేయాలని,పని భారం పెంచే నవ చేతన యాప్ ను రద్దు చేయాలని పెండింగులో ఉన్న టిఏ బిల్లులు వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు.లేనియెడల ఉద్యమాలను ఉధృతం చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో రహమద్ బి,మీనాక్షి, మంజుల,శ్రీలత,అనసూయ,యశోద, శ్రీ ల క్ష్మి , ఉ వ ం , స ం బ , ా షి ని , లక్ష్మీశ్వరి,ఈశ్వరమ్మ,హేమలత తదితరులు పాల్గొన్నారు.

# నంద్యాల జిల్లాలో యూత్, జూనియర్ రెడ్ క్రాస్ ను బలోపేతం చేయడానికి విద్యాసంస్థలు స్వచ్ఛంద సంస్థలు సహకరించాలి.

**జిల్లా జాయింట్ కలెక్టర్ యూత్/జూనియర్ రెడ్ క్రాస్ జిల్లా చైర్మన్ సూరజ్ ధనుంజయ్ ఐపీఎస్.**




పల్లె వెలుగు నంద్యాల రూరల్. జిల్లాకు నూతనంగా వచ్చిన జాయింట్ కలెక్టర్ ని రెడ్ క్రాస్ బృందం మర్యాదపూర్వకంగా కలిశారు.

ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ రెడ్ క్రాస్ వారితో మాట్లాడుతూ నంద్యాల జిల్లాలో జూనియర్ యూత్ రెడ్ క్రాస్ ను బలోపేతం చేసి తద్వారా విద్యార్థి దశ నుండే ఫస్ట్ ఎయిడ్/సిపిఆర్, రక్త దానము, పర్యావరణ పరిరక్షణ, డిజాస్టర్ మేనేజ్మెంట్ తదితర అంశాలపై విద్యార్థులకు,యువతకు శిక్షణ ఇచ్చి నంద్యాల జిల్లాలో ప్రజలకు ఉపయోగపడే విధంగా సంస్థను తీర్చిదిద్దడమే తమ ప్రధాన లక్ష్యంగా పనిచేయాలని రెడ్ క్రాస్ వారికి జాయింట్ కలెక్టర్ తెలిపారు .

ఈ సందర్భంగా జిల్లాలో ఉండే ప్రతి ఒక్క విద్యా సంస్థ యువజన సంస్థలు సంఘాలు స్వచ్ఛంద సంస్థలు ముందుకు వచ్చి జిల్లాలో జూనియర్ యూత్ రెడ్ క్రాస్ బలోపేతానికి సహకరించాలని కోరారు . పై అంశాలపై ఎవరు కోరిన ఆఫ్లైన్లో ఆన్లైన్లో రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో శిక్షణ ఇస్తామని ప్రతి ఒక్కరూ రెడ్ క్రాస్ వాలంటీర్ గా చేరాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ జిల్లా చైర్మన్ దస్తగిరి పర్ల, జిల్లా జనరల్ సెక్రెటరీ మరియు జిల్లా స్కిల్ డెవలప్మెంట్ అధికారి శ్రీకాంత్ రెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యుడు ఉస్మాన్ బాషా, రెడ్ క్రాస్ జిల్లా డిఎఫ్ఓ అబ్దుల్లా తదితరులు పాల్గొని జెసి కి మొక్కను పంపిణీ చేసి దుశ్శలువతో సత్కరించారు.

జిల్లాలో రెడ్ క్రాస్ కు సంబంధించిన పత్రాలను అందించారు, వాటి గురించి వివరించారు.

# పొలం పిలుస్తుంది కార్యక్రమంలో

**మండల వ్యవసాయ అధికారి సరిత,,**

నందవరం పల్లె వెలుగు జులై 28 ఎల్నినో ప్రభావంతో తగ్గిన వర్షాలు -- వరి సాగును తగ్గించి ప్రత్యామ్నాయ పంటల వైపు రైతులు మొగ్గు చూపాలి నందవరం మండలంలో వివిధ గ్రామంలో నదికైరవాడి మరియు పెద్దకొత్తిలి గ్రామాలలో "పొలం పిలుస్తోంది" కార్యక్రమం నిర్వహించిన మండల వ్యవసాయ అధికారి. నదికైరవాడి మరియు పెద్దకొత్తిలి గ్రామాలలో "పొలం పిలుస్తోంది" కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారి ఎం ఏ ఓ సరిత గ్రామంలోని పత్తి మరియు వరి పొలాలను క్షేత్రస్థాయిలో సందర్శించి పంటల పరిస్థితిని పరిశీలించారు. అనంతరం రైతులతో సమావేశమై ప్రస్తుత వర్షాభావ పరిస్థితులపై అవగాహన కల్పిస్తూ పలు కీలక సూచనలు చేశారు. ఈ ఏడాది ఎల్నినో (జుశ్రీ చీఅశీ) ప్రభావం కారణంగా వర్షపాతం సాధారణం కంటే చాలా తక్కువగా నమోదైందని తెలిపారు. అలాగే జలాశయాల్లో తగినంత నీటి నిల్వలు లేకపోవడంతో వరి సాగును వీలైనంత వరకు తగ్గించాలని, అధిక నీటి అవసరమున్న పంటలకు బదులుగా తక్కువ నీటితో సాగయ్యే ప్రత్యామ్నాయ పంటలను ఎంచుకోవాలని రైతులకు సూచించారు. 1.వరి సాగును తగ్గించి తక్కువ నీటితో పండే కందులు, పెసర్లు, మినుములు, సజ్జలు, కొర్రలు, మొక్కజొన్న, ఆముదం వంటి ఆరుతడి పంటలను సాగు చేయాలి. 2.ప్రధాన పంటల్లో అంతర పంటలుగా పప్పుధాన్యాలను సాగు చేయడం ద్వారా వర్షాభావ పరిస్థితుల్లో నష్టాలను తగ్గించుకోవచ్చు. 3.అందుబాటులో ఉన్న నీటిని డ్రిప్ మరియు స్ప్రింక్లర్ పద్ధతుల ద్వారా పొదుపుగా వినియోగించాలి. 4.నిర్ణీత గడువులోగా ప్రతి రైతు వేసిన పంటలకు పంట బీమా చేయించుకోవాలి ,దీని ద్వారా భవిష్యత్తులో పంటలు నష్టపోయిన రైతులు పంట నష్టపరిహారం పొందగలరు .బీమా కొరకు జూలై 31 వరకు సమయం ఉంది వరికి ఆగస్టు 15 వరకు ఉంది. 5.వ్యవసాయ శాఖ అధికారులు, శాస్త్రవేత్తలు అందించే సాంకేతిక సూచనలు, వాతావరణ ఆధారిత సలహాలను ఎప్పటికప్పుడు పాటించాలి. 6. వర్షాభావ పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని రైతులు పంట మార్పిడి విధానాన్ని అవలంబించి ఆర్థిక నష్టాలను నివారించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి (హీూూ) శ్రీమతి సరిత, గ్రామ వ్యవసాయ సహాయకులు (వాూూలు) డి. చంద్రశేఖర్, యం.రాఘవేంద్ర, రైతులు మరియు గ్రామ రైతులు పాల్గొన్నారు.





# ఆశా వర్కర్లపై పెరుగుతున్న పనిభారం తగ్గించాలి

**-ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకుని సమస్యలను పరిష్కరించాలి:**
**ఏఐటీయూసీ కొలిమిగుండ్ల మండల కార్యదర్శి మహేష్**




కొలిమిగుండ్ల,( పల్లె వెలుగు న్యూస్ జూలై 28) రిపోర్టర్ :- రాష్ట్రవ్యాప్తంగా ఆశా వర్కర్లపై రోజురోజుకు పెరుగుతున్న పనిభారాన్ని ప్రభుత్వం వెంటనే తగ్గించాలని, వారికి తగిన సౌకర్యాలు, ఉద్యోగ భద్రత, గౌరవప్రదమైన వేతనం కల్పించాలని ఏఐటీయూసీ కొలిమిగుండ్ల మండల కార్యదర్శి మహేష్ డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గ్రామీణ ప్రజలకు ఆరోగ్య సేవలు అందించడంలో ఆశా వర్కర్లు కీలక పాత్ర పోషిస్తున్నప్పటికీ, వారికి విధులకు మించిన అదనపు పనులను అప్పగించడం అన్యాయమన్నారు. వివిధ శాఖలకు సంబంధించిన పనులు అప్పగించడం వల్ల వారు తీవ్ర మానసిక, శారీరక ఒత్తిడికి గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.ఆశా వర్కర్లపై పెరుగుతున్న పనిభారాన్ని తగ్గించి, ఖాళీ పోస్టులను భర్తీ చేయాలని, కనీస వేతనంతో పాటు సంక్షేమ పథకాలు అమలు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ప్రజారోగ్య వ్యవస్థను బలోపేతం చేయాలంటే ముందుగా ఆశా వర్కర్ల సమస్యలను పరిష్కరించాల్సిన అవసరం ఉందన్నారు.ఆశా వర్కర్ల న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం వెంటనే అంగీకరించి, వారి సేవలకు తగిన గుర్తింపు, గౌరవం కల్పించాలని మహేష్ ప్రభుత్వాన్ని కోరారు. లేనిపక్షంలో ఏఐటీయూసీ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు చేపట్టాల్సి వస్తుందని హెచ్చరించారు.

# ఆర్ఎంపీలు ప్రథమ చికిత్స మాత్రమే చేయాలి

బండి ఆత్మకూరు పల్లె వెలుగు జూలై 28: గ్రామీణ ప్రాంతంలో పనిచేసే ఆర్ఎంపీలు ప్రజలకు ప్రథమ చికిత్స మాత్రమే చేయాలని నారాయణపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం



వైద్యాధికారి దినేష్ బాబు పేర్కొన్నారు. బండి ఆత్మకూరు మండల పరిధిలో ఉన్న సంత జూటూరు గ్రామంలోని పరశురాం ఆర్.ఎం.పి క్లినిక్కుతో పాటు, మందుల దుకాణాన్ని ల్యాబ్ ను వైద్యాధికారి తనిఖీ చేశారు. ఎట్టి పరిస్థితులలోనూ అధిక మోతాదు కలిగిన స్టెరాయిడ్స్, యాంటీబయాటిక్, నొప్పి నివారణ మాత్రలను మందుల షాపులలో ఉంచరాదని పేర్కొన్నారు. ఈ మందులను రోగులకు రాయరాదని, ఆర్.ఎం.పి ప్రాక్టీస్ చేసేవారు కేవలం ప్రథమ చికిత్స మాత్రమే చేయాలని పేర్కొన్నారు. క్లినిక్కు, మందుల షాపును, ల్యాబ్ ను ఒకే వ్యక్తి నిర్వహించరాదని పేర్కొన్నారు. మందుల దుకాణాన్ని ఫార్మసీ చేసిన వారే నిర్వహించాలని, అర్హులైన ల్యాబ్ టెక్నీషియన్స్ ద్వారా మాత్రమే ల్యాబ్ టెస్టులు చేయించాలని వైద్యాధికారి మౌఖికంగా ఆదేశాలు ఇచ్చారు. నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తే ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు,ప్రభుత్వ పరంగా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ తనిఖీలు వైద్యాధికారి దినేష్ బాబు తో పాటు సంత జూటూరు సిహెచ్ఓ యశోద, ఆశ వర్కర్ సువర్ణమ్మ పాల్గొన్నారు.

# పంట బీమా పంట నమోదు తప్పనిసరి

బండి ఆత్మకూరు పల్లె వెలుగు జూలై 28: బండి ఆత్మకూరు మండల పరిధిలో ఉన్న పెద్దదేవలాపురం, సంత జూటూరు గ్రామాలలో మండల వ్యవసాయ అధికారి పవన్ కుమార్ మంగళవారం పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏవో మాట్లాడుతూ,పంటల బీమా పథకం ప్రాముఖ్యత, అర్హత, నమోదు విధానం మరియు ప్రకృతి



వైపరీత్యాల సమయంలో పంట బీమా రైతులకు అందించే ప్రయోజనాల గురించి వివరించారు. రైతుల సాగు చేసిన ప్రతి పంటకు బీమా మరియు పంట నమోదు చేసుకోవాలని,ప్రస్తుత ఎల్నినో పరిస్థితుల్లో రైతులు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, నేల తేమ సంరక్షణ, సమతుల్య ఎరువుల వినియోగం, వాతావరణ ఆధారిత వ్యవసాయ యాజమాన్య పద్ధతులు మరియు పంట బెట్ట గురి అయినప్పుడు 19:19:19 నీటిలో కరిగే ఎరువును 1% ద్రావణంగా ఆకులపై పిచికారీ చేయడం వల్ల కలిగే ప్రయోజనాలను వివరించారు.అనంతరం అధికారులు మొక్కజొన్న మరియు పత్తి పంటలు క్షేత్రస్థాయిలో సందర్శించి పంటల ఎదుగుదల, నేలలో తేమ పరిస్థితులు, చీడపీడలు మరియు వ్యాధుల ఉనికిని పరిశీలించారు. రైతుల సమస్యలను తెలుసుకుని పంట పరిస్థితులకు అనుగుణంగా శాస్త్రీయ సలహాలు అందించారు. ఈ కార్యక్రమంలో వారితోపాటు వెటర్నరీ డాక్టర్ అనూష, వ్యవసాయ విస్తరణ సిబ్బంది అర్ఫత్ పలువురు రైతులు పాల్గొన్నారు

# కాలుష్య నీటితో పంటలు దెబ్బతింటున్నాయంటూ రైతుల ఆవేదన

**అంకిరెడ్డిపల్లిలో పరిశ్రమపై చర్యలు తీసుకోవాలని డిమాండ్**

కీసర పల్లె వెలుగు దినపత్రిక. మేడ్చల్ జిల్లా, కీసర మండలం, అంకిరెడ్డిపల్లి: కీసర మండలం అంకిరెడ్డిపల్లి గ్రామ పరిధిలోని సర్వే నంబర్ 812లో ఉన్న ఈ పవర్ ఎనర్జీ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ నుంచి విడుదలవుతున్న కాలుష్య నీటి కారణంగా తమ పంటలు దెబ్బతింటున్నాయని స్థానిక రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. కంపెనీ నుంచి వెలువడుతున్న వ్యర్థ జలాలు వ్యవసాయ పొలాల్లోకి చేరడంతో సాగు చేసిన పంటలు ఎండిపోతూ తీవ్ర నష్టం వాటిల్లుతోందని రైతులు తెలిపారు. కాలుష్య నీటి ప్రభావంతో భూమి సారవంతత కూడా తగ్గిపోయే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. దీంతో పంటల దిగుబడులు తగ్గి తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని వాపోయారు. ఘటనపై సంబంధిత శాఖ అధికారులు తక్షణమే స్పందించి కాలుష్య నీటికి సంబంధించిన నమూనాలు సేకరించి పరీక్షలు నిర్వహించాలని రైతులు కోరుతున్నారు. పంట



నష్టాన్ని అంచనా వేసి బాధిత రైతులకు తగిన పరిహారం అందించడంతో పాటు, కంపెనీ నుంచి విడుదలయ్యే కాలుష్య నీరు పొలాల్లోకి చేరకుండా శాశ్వత చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. సమస్య పరిష్కారం కాకపోతే ఆందోళనను మరింత ఉధృతం చేస్తామని రైతులు హెచ్చరించారు.

# వైకుంఠం జ్యోతి పాలన -- బంగారు పాలన.. ఆపదలో ఉన్న ప్రతి కుటుంబానికి భరోసా!

**గజ్జహల్లి గ్రామానికి చెందిన నలుగురికి రూ.2.93 లక్షల సీఎం రిలీఫ్ ఫండ్ అందజేత**



హోళగుంద పల్లె వెలుగు జులై :28 ప్రజల కష్టసుఖాల్లో అండగా నిలుస్తూ, అర్హులైన ప్రతి కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అందేలా కృషి చేస్తున్న ఆలూరు నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జ్ వైకుంఠం జ్యోతి సేవలను ప్రజలు అభినందిస్తున్నారు. మంగళవారం వైకుంఠం జ్యోతి చేతుల మీదుగా ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎం రిలీఫ్ ఫండ్) చెక్కులను మండలంలోని బాధిత కుటుంబాలకు అందజేశారు. ఈ సందర్భంగా గజ్జహల్లి గ్రామానికి చెందిన నలుగురు లబ్ధిదారులకు దాదాపు రూ.2.93 లక్షల విలువైన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వైకుంఠం జ్యోతి మాట్లాడుతూ, ఆపదలో ఉన్న కుటుంబాలకు సీఎం రిలీఫ్ ఫండ్ గొప్ప భరోసాగా నిలుస్తోందని, అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సహాయం అందేలా నిరంతరం కృషి చేస్తున్నామని తెలిపారు. "వైకుంఠం జ్యోతి పాలన -- బంగారు పాలన" అంటూ పలువురు నాయకులు, కార్యకర్తలు ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో ఆలూరు మార్కెట్ యార్డ్ డైరెక్టర్ ముల్లా నబి రసూల్, పూజారి రామలింగ, డీసీ బుజ్జన్న, టీడీపీ యువ నాయకుడు బీకే.పంపా, మల్లి రెడ్డి పాటు పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# వృద్ధురాలిని ఆదుకున్న స్ఫూర్తి సేవా సమితి

● మానవ సేవయే మాధవ సేవ. ● వృద్ధురాలికి స్ఫూర్తి చిరు సాయం.




డోన్ పట్టణంలో నడవలేని స్థితిలో తీవ్ర అనారోగ్యంతో బాధపడుతున్న పేద వృద్ధురాలు వద్దే లక్ష్మీదేవి వృద్ధురాలి దీనస్థితిని స్థానికుల ద్వారా తెలుసుకున్న 'స్ఫూర్తి సేవా సమితి' వారు వెంటనే స్పందించారు. సంస్థలో ఉన్నటువంటి ఓ అజ్ఞాత దాత సహకారంతో ఆ అవ్వకు ఎంతో ఉపయుక్తమైన కొత్త ఐరన్ మంచం మరియు బెడ్‌ను అందజేసి, తమ ఉదారతను చాటుకున్నారు. ?కష్టకాలంలో ఉన్నవారికి అండగా నిలవడంలో ఎప్పుడూ ముందుండే స్ఫూర్తి సంస్థ సభ్యుల సేవలు నిజంగా అభినందనీయమని స్థానికులు తెలిపారు. ?నిస్సహాయ స్థితిలో ఉన్న ఆ వృద్ధురాలికి సాయం అందించిన అజ్ఞాత దాతకు, స్ఫూర్తి టీమ్ కి వద్దే లక్ష్మీదేవి, వారి కుటుంబ సభ్యులు ధన్యవాదములు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్ఫూర్తి సభ్యులు స్ఫూర్తి మధు, చంద్ర, సోంపురం మధు, వద్దే మధు, మనోజ్, ఇందిరానగర్ మధు తదితరులు పాల్గొన్నారు... స్ఫూర్తి సేవా సమితి. డోన్

# నంద్యాల ప్రభుత్వ ఆసుపత్రిలో అన్న ప్రసాద వితరణ

నంద్యాల ప్రతినిధి. జూలై 28 . (పల్లె వెలుగు ):నంద్యాల పట్టణంలోని ప్రభుత్వ





ఆసుపత్రిలో మంగళవారం అన్నప్రసాద వితరణ చేసినట్లు లయన్ పెసల శ్రీకాంత్ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాలుగా నంద్యాల ప్రభుత్వాసుపత్రిలో వచ్చు పేషెంట్ల సహాయకులకు అన్నదాన వితరణ చేస్తున్నట్లు తెలిపారు. మంగళవారం కీర్తిశేషులు చందా రామయ్య వర్ధంతి సందర్భంగా చందా రామయ్య కుటుంబసభ్యుల సహకారంతో అన్న ప్రసాద వితరణ నిర్వహించామన్నారు. నంద్యాల జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో దూరప్రాంతాల నుంచి వైద్యం కొరకు ఎంతోమంది వస్తుంటారని వారికి ప్రత్యనిత్యం అన్నదానం దాతల సహకారంతో నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో లయన్ చంద్రమోహన్, లయన్స్ సేవ ప్రగతి చార్టర్ ప్రెసిడెంట్ పెసల శ్రీకాంత్, అధ్యక్షులు సందీప్ కుమార్, కార్యదర్శి చంద్రశేఖర్, జోన్ చైర్మన్ సోమశిల నాగరాజు, సభ్యులు పోలూరు జనార్దన్, కిరాణలాల్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఆగస్టు 1న మండల సర్వసభ్య సమావేశం.

రుద్రవరం.పల్లె వెలుగు : ఆగస్టు 1వ తేదీన రుద్రవరం మండల పరిషత్ సర్వసభ్య సమావేశం నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో భాగ్యలక్ష్మి తెలిపారు. మంగళవారం ఆమె మాట్లాడుతూ ఆగస్టు 1 వ తేదీ శనివారం ఉదయం 11 గంటలకు మండల పరిషత్ సర్వసభ్య సమావేశం ఎంపీపీ మొబ్బు బాలస్వామి అధ్యక్షతన జరుగుతుందన్నారు. కావున ఆయా శాఖలకు చెందిన అధికారులు పంచాయతీ ప్రత్యేక అధికారులు, పంచాయతీ కార్యదర్శులు ఎంపీటీసీలు, కో ఆప్షన్ సభ్యులుమండల సర్వసభ్య సమావేశానికి సకాలంలో హాజరుకావాలని ఎంపీడీవో కోరారు.



# బతుకును బలిచేయకు.. జీవితం అమూల్యమైనది

పల్లె వెలుగు క్షణికావేశానికి గురికావద్దు. బంగారం



లాంటి బతుకును బలిచేయొద్దు. జీవితం అమూల్యమైనది. గెలుపు--ఓటములు, పొగడ్తలు--తెగడ్తలు ఆకాశంలో తేలే మేఘాల వంటివి. చీకటి, వెలుగులు ప్రకృతి సహజం. అలాగే జీవితంలో కష్టాలు, సుఖాలు సహజమే. సమస్యలకు భయపడకుండా ధైర్యంగా ఎదుర్కోవాలి. సహనాన్ని పెంపొందించుకోవాలి. శోధించి సాధించాలనే సంకల్పమే మనిషికి నిజమైన ఆయుధం. మనసు మాయలో బందీ కాకూడదు. ఒంటరితనానికి దూరంగా ఉండాలి. స్నేహం, కలిమి, ఆత్మీయతలను పెంచుకోవాలి. గతాన్ని తలచుకుంటూ బాధపడకూడదు. వర్తమానాన్ని సద్వినియోగం చేసుకోవాలి. ఇతరులతో పోల్చుకుంటూ జీవితాన్ని భారంగా మార్చుకోకూడదు. కన్నీటి ధారల్లో బతుకును బలిచేయవద్దు. ఆశయమే ఆభరణమైతే ఆందోళనలు దూరమవుతాయి. మనసు మబ్బుల్లో, ఒత్తిడి జల్లుల్లో తడిసిపోయిన వేళ పలకరింపే ఓదార్పు అవుతుంది. ఆత్మవిశ్వాసమే భరోసా, భద్రతగా నిలుస్తుంది. నిర్మలమైన ఆలోచనలు మనసును ప్రశాంతంగా మారుస్తాయి. ఆందోళనలు అంతరించి ఆనందం అవతరిస్తుంది. కుంగుబాటుకు లోనుకాకుండా ఉల్లాసం, ఉత్సాహాన్ని జీవనశైలిగా మార్చుకుంటే సంతోషం, సంతృప్తి మన ఆస్తులవుతాయి. సానుకూల దృక్పథాన్ని పెంపొందించుకోవాలి. సంతోషాలను పంచుకోవాలి. వ్యక్తిత్వ వికాసం, పుస్తక పఠనం, సజ్జన సాంగత్యం, సమాజ సేవ, ఆధ్యాత్మిక చింతన వంటి మంచి అలవాట్లను అలవరచుకోవాలి. ఇవి ఆత్మవిశ్వాసాన్ని పెంచి మానసిక ఆరోగ్యాన్ని కాపాడుతాయి. ఆత్మహత్యలు సమస్యలకు పరిష్కారం కావు. ఆరోగ్యకరమైన జీవన విధానమే నిజమైన మార్గం. కుటుంబ వ్యవస్థను బలోపేతం చేస్తూ, ఆత్మీయత, అనురాగం, బంధాలు, అనుబంధాలతో కూడిన మానవీయ సమాజ నిర్మాణానికి కృషి చేయాలి. మనోధైర్యం అనే ఆయుధంతో ఆత్మహత్యలను అరికట్టి, ఆశతో ముందుకు సాగుదాం. లిలిజీవితం విలువైనది... దానిని ప్రేమిద్దాం, పరిరక్షిద్దాం.-- నేదునూరి కనకయ్యఅధ్యక్షులు, తెలంగాణ ఎడ్యుకేషన్ ఫోరంమాజీ ఎన్ఎస్ఎస్ అధికారి, కరీంనగర్‌లిలి

# వైసీపీ విధ్వంసం నుంచి రాష్ట్రాన్ని గాడిలో పెట్టాం: మంత్రి టీజీ భరత్

**☛కూటమి ప్రభుత్వ రెండేళ్ల పాలనపై ప్రజల్లో పూర్తి సంతృప్తి**

**☛కర్నూలు 49వ వార్డులో ఇంటింటి ప్రచారం నిర్వహించిన మంత్రి**

**☛ఓర్వకల్లులో రూ.10 వేల కోట్లకు పైగా పెట్టుబడులు: ఫలించిన కృషి**

పల్లె వెలుగు కర్నూలు బ్యూరో గత వైసీపీ ప్రభుత్వ హయాంలో జరిగిన విధ్వంసం నుంచి రాష్ట్రాన్ని దారిలో పెట్టి, అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తున్నామని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టీజీ భరత్ గుప్తా స్పష్టం చేశారు. కూటమి ప్రభుత్వ రెండేళ్ల పాలన పూర్తయిన సందర్భంగా ప్రజల్లో ప్రభుత్వం పట్ల పూర్తి సంతృప్తి వ్యక్తమవుతోందని ఆయన అన్నారు. మంగళవారం కర్నూలు నగరంలోని 49వ వార్డు ఎన్.ఆర్ పేటలో మంత్రి టీజీ భరత్ ఇంటింటికీ తిరిగి 'సుపరిపాలన – రెండేళ్ల ప్రగతి' ప్రచారాన్ని నిర్వహించారు. ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరిస్తూ, వారి అభిప్రాయాలను అడిగి తెలుసుకున్నారు.

**రూపాయి లేకపోయినా.. ఇచ్చిన మాట తప్పలేదు**

ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. "గత ప్రభుత్వ ఆర్థిక అరాచకత్వం వల్ల రాష్ట్రం తీవ్ర ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నప్పటికీ, మేనిఫెస్టోలో ఇచ్చిన ఏ ఒక్క హామీని విస్మరించలేదు. 'తల్లికి వందనం' పథకం ద్వారా ఇంట్లో ఎంతమంది పిల్లలు చదువుతుంటే అంతమందికీ ఆర్థిక సాయం అందిస్తున్నాం. ఇది పేద ప్రజలకు ఎంతో ఆసరాగా





నిలిచింది" అని తెలిపారు.

**కర్నూలులో రూ.10 వేల కోట్ల పెట్టుబడులు**

జిల్లా పారిశ్రామికాభివృద్ధిపై మాట్లాడిన ఆయన.. ఓర్వకల్లు ఇండస్ట్రియల్ పార్క్‌లో ఇప్పటికే రూ.10 వేల కోట్లకు పైగా పెట్టుబడులకు సంబంధించిన పనులు వేగంగా జరుగుతున్నాయని చెప్పారు. ప్రముఖ రిలయన్స్ సంస్థకు సంబంధించిన పనులు కూడా పూర్తయ్యాయని వెల్లడించారు. స్థానిక యువత ఉపాధి కోసం ఇతర రాష్ట్రాలకు వలస వెళ్లే అవసరం లేకుండా ఇక్కడే వేలాది ఉద్యోగాలు కల్పిస్తున్నామని ధీమా వ్యక్తం చేశారు. ప్రజలను తప్పుదోవ పట్టించడమే పనిగా పెట్టుకున్న ప్రతిపక్ష వైసీపీ నాయకుల వైఖరిని ఈ సందర్భంగా ఆయన తీవ్రంగా ఖండించారు.

**హాజరైన కూటమి ముఖ్య నాయకులు**

ఈ కార్యక్రమంలో కర్నూలు అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ (ఖుఖుణా) చైర్మన్ సోమిశెట్టి వెంకటేశ్వర్లు, సీనియర్ నాయకులు ఆకేపోగు ప్రభాకర్, నగర అధ్యక్షుడు కొరకంచి రవి, 49వ వార్డు ఇన్‌చార్జి కౌశిక్, కూటమి పార్టీల సీనియర్ నాయకులు, బూత్ ఇన్‌చార్జీలు మరియు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# కూటమి పాలనలో ప్రతి ఇంటా సంక్షేమ కాంతి: కార్పొరేషన్ చైర్‌పర్సన్ కమ్మరి పార్వతమ్మ





**● కల్లూరు 41వ వార్డులో ఘనంగా 'డోర్ టు డోర్' ప్రచారం**

**● ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వ విజయాలను వివరించిన నాయకులు**

**● ప్రజా సంక్షేమమే ధ్యేయంగా కూటమి పాలన సాగుతోందని వెల్లడి**

పల్లె వెలుగు కర్నూలు బ్యూరో కూటమి ప్రభుత్వ రెండేళ్ల పాలనలో రాష్ట్రంలోని ప్రతి పేద కుటుంబానికి సంక్షేమ ఫలాలు అందుతున్నాయని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విశ్వబ్రాహ్మణ సంక్షేమ మరియు అభివృద్ధి కార్పొరేషన్ చైర్‌పర్సన్, నంద్యాల పార్లమెంట్ మహిళా అధ్యక్షురాలు కమ్మరి పార్వతమ్మ తెలిపారు. ప్రభుత్వం అందిస్తున్న అభివృద్ధి, సంక్షేమ విజయాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు చేపట్టిన 'డోర్ టు డోర్' ప్రచార కార్యక్రమం మంగళవారం కల్లూరు మండల పరిధిలోని 41వ వార్డు వీకర్ సెక్షన్ కాలనీ, మేదరి కాలనీల్లో ఉత్సాహంగా జరిగింది. కమ్మరి పార్వతమ్మ అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమంలో నాయకులు ఇంటింటికీ తిరిగి ప్రజలతో మాట్లాడారు. అన్ని వర్గాలకూ సంక్షేమ పథకాలు ఈ సందర్భంగా కమ్మరి పార్వతమ్మ మాట్లాడుతూ.. ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తూ కూటమి ప్రభుత్వం ప్రజాదరణ పొందుతోందన్నారు. ఎన్టీఆర్ భరోసా సామాజిక పెన్షన్ల పెంపు, తల్లికి వందనం, దీపం–2 పథకం కింద ఉచిత సిలిండర్లు, స్త్రీ శక్తి ఉచిత బస్సు ప్రయాణం, ఆటో డ్రైవర్లకు ఏటా రూ.15,000 సాయం, అన్నదాత సుఖీభవ, పేదలకు ఇళ్లు, ఎన్టీఆర్ వైద్యసేవలు వంటి ప్రతి ప్రతిష్టాత్మక పథకం నేరుగా లబ్ధిదారులకు చేరుతోందని వివరించారు. ప్రజల సంక్షేమం, అభివృద్ధే లక్ష్యంగా ప్రభుత్వం నిరంతరం శ్రమిస్తోందని పేర్కొన్నారు. భారీగా పాల్గొన్న నాయకులు, కార్యకర్తలు స్థానిక కాలనీవాసులు కూటమి నాయకులకు ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో 37వ వార్డు ఇంచార్జి సుతారు రాఘవేంద్ర, యూనిట్ ఇంచార్జీలు ఖాదర్ వలి, లక్ష్మి నారాయణ, బూత్ ఇంచార్జీలు వెంకటేష్, సుబ్బరాయుడు, బాలకృష్ణ, సీనియర్ కార్యకర్త ఇమ్మానియేల్, పలువురు తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# వర్షం కురవాలని పెద్దమ్మ , మారెమ్మ గంగమ్మ కి పూజలు.

రుద్రవరం. పల్లె వెలుగు : వరుణ దేవా వర్షం కురిపించి మమ్ముల



కరుణించవయా అంటూ భక్తిశ్రద్ధలతో గ్రామదేవతలకు పూజలు నిర్వహించారు. మండలంలోని కొండమాయపల్లె వెలగలపల్లె గ్రామాల ప్రజలు వర్షం కురవాలని కోరుకుంటూ మంగళవారం గ్రామదేవతలైన పెద్దమ్మ తల్లి మారెమ్మ తల్లి అలాగే గంగమ్మ తల్లికి బోనాలతో ఊరేగింపుగా వెళ్లి భక్తిశ్రద్ధలతో బోనాలు సమర్పించుకుని పూజలు నిర్వహించారు. వరుణదేవుడు మామొర ఆలకించి వర్షం కురిసేలా దీవించాలని గ్రామదేవతలకు ప్రజలు మొక్కుకున్నారు. ప్రస్తుతం వర్షాలు పడకపోవడంతో పంటలు దెబ్బతినే ప్రమాదం నెలకొందని దీంతో వరుణ దేవుడు కరుణించి వర్షాలు కురిపిస్తే పంటలు పండి ప్రజలందరూ సుఖశాంతులతో సంతోషంగా ఉంటారని తమ కోరికను నెరవేర్చాలని గ్రామ దేవతలకు రెండు గ్రామాల ప్రజలు మొక్కుకున్నారు.

# అర్హులైన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు కల్పించడమే లక్ష్యం: కలెక్టర్ జి. రాజకుమారి.



**పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో.** జిల్లాలో జరుగుతున్న ఓటరు జాబితా ప్రత్యేక సవరణ కార్యక్రమాన్ని పారదర్శకంగా, నిష్పక్షపాతంగా పూర్తి చేసి ప్రతి అర్హుడికి ఓటు హక్కు కల్పించడమే ఎన్నికల సంఘం ప్రధాన లక్ష్యమని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి జి. రాజకుమారి పేర్కొన్నారు. మంగళవారం కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్‌లో ఓటరు జాబితా ప్రత్యేక సవరణ కార్యక్రమం, పోలింగ్ కేంద్రాల పునర్విభజన, ఓటర్ల డిజిటైజేషన్, క్లెయిమ్స్, అభ్యంతరాల స్వీకరణ తదితర అంశాలపై గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి డి. రాము నాయక్, ఆమ్ ఆద్మీ పార్టీ ప్రతినిధి అన్నపురెడ్డి ప్రదీప్, బహుజన సమాజ్ పార్టీ ప్రతినిధి కె. శ్రీనివాసులు, భారతీయ జనతా పార్టీ ప్రతినిధి కసెట్టి చంద్రశేఖర్, కమ్యూనిస్టు పార్టీ ఆఫ్ ఇండియా ప్రతినిధి పి. నర్సింహులు, ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ పార్టీ ప్రతినిధి సయ్యద్ రియాజ్ బాషా, తెలుగుదేశం పార్టీ ప్రతినిధి ఎ. నరేంద్ర కుమార్ రెడ్డి, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రతినిధి పి. శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, తుది ఓటరు జాబితా ప్రచురణను సెప్టెంబర్ 22కు బదులుగా అక్టోబర్ 3న నిర్వహించనున్నట్లు తెలిపారు. జిల్లాలో పోలింగ్ కేంద్రాల సంఖ్య 1,629 నుంచి 1,763కు పెరిగిందని, 1,200 మందికి పైగా ఓటర్లు ఉన్న కేంద్రాలను ఎన్నికల సంఘం మార్గదర్శకాల ప్రకారం విభజించి, ఒకే కుటుంబ సభ్యులు వేర్వేరు కేంద్రాలకు వెళ్లకుండా చర్యలు తీసుకున్నామని తెలిపారు. పోలింగ్ కేంద్రాల




పునర్విభజనలో వచ్చిన మార్పులకు భారత ఎన్నికల సంఘం, రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి కార్యాలయం ఆమోదం లభించినట్లు పేర్కొన్నారు. జిల్లాలో మొత్తం 14,05,443 మంది ఓటర్లు ఉండగా, వారిలో 12,25,937 మంది వివరాలు విజయవంతంగా డిజిటైజ్ చేయబడ్డాయని, ఇది మొత్తం ఓటర్లలో 87.23 శాతమని కలెక్టర్ వివరించారు. మిగిలిన 1,79,506 మంది ఓటర్లలో శాశ్వతంగా వేరే ప్రాంతాలకు మారిన వారు, మరణించిన వారు, ద్వంద్వ ఓట్లు ఉన్న వారు, ఇంట్లో అందుబాటులో లేని వారు తదితర కారణాలతో గుర్తించిన వివరాలను క్షేత్రస్థాయిలో ధృవీకరించినట్లు తెలిపారు. ఈ నెల 31న డ్రాఫ్ట్ ఓటరు జాబితా ప్రచురించనున్నట్లు కలెక్టర్ తెలిపారు. గ్రామ స్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు జాబితాలు ప్రజల పరిశీలనకు అందుబాటులో ఉంచుతామని, మరణించిన వారి పేర్ల తొలగింపును మరణ ధృవపత్రాలు, బీఎల్ఓల ధృవీకరణ ఆధారంగా మాత్రమే చేపడుతున్నామని చెప్పారు. గైర్హాజరైన వారు లేదా వేరే ప్రాంతాలకు వెళ్లిన వారిలో అర్హులైన నిజమైన ఓటర్లు ఎవరైనా ఉంటే అక్టోబర్ 3న తుది జాబితా ప్రచురణకు ముందే తమ పేర్లను తిరిగి నమోదు చేసుకునే అవకాశం కల్పిస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. క్లెయిమ్స్, అభ్యంతరాల స్వీకరణకు ఎన్నికల సంఘం నిర్ణయించిన షెడ్యూల్ ప్రకారం అవకాశం కల్పించబడిందని, అందిన దరఖాస్తులన్నింటినీ నిబంధనల మేరకు పరిశీలించి నిర్ణయం తీసుకుంటామని పేర్కొన్నారు. ఓటర్లు కార్యాలయాలకు వ్యక్తిగతంగా రావాల్సిన అవసరం లేకుండా ఆన్‌లైన్ ద్వారానూ ఫారమ్-6, 7, 8 తదితర దరఖాస్తులు సమర్పించవచ్చన్నారు. జిల్లాలో ఇప్పటివరకు 4,099 ఆన్‌లైన్ దరఖాస్తులు అందినట్లు తెలిపారు. కొత్తగా 18 సంవత్సరాలు పూర్తి చేసుకున్న వారు, ఇతర ప్రాంతాల నుంచి నివాసం మార్చుకున్న వారు కూడా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. జిల్లాలో ఓటర్ల

### అక్టోబర్ 3న తుది ఓటరు జాబితా ప్రచురణ.

### ఓటరు జాబితా సవరణలో పారదర్శకతకు ప్రాధాన్యం.

### జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా.

మ్యాపింగ్ ప్రక్రియ దాదాపు పూర్తయిందని, కేవలం 6,066 మంది ఓటర్లు మాత్రమే మ్యాపింగ్‌కు మిగిలి ఉన్నారని, ఇది మొత్తం ఓటర్లలో కేవలం 0.43 శాతం మాత్రమేనని కలెక్టర్ వెల్లడించారు. ఓటర్ల మ్యాపింగ్‌లో వ్యత్యాసాలు ఉన్నవారికి, వివరాలు పూర్తి కానివారికి నోటీసులు జారీ చేస్తున్నామని తెలిపారు. కుటుంబ సభ్యుల మధ్య వయస్సు వ్యత్యాసాలు, జనన తేదీలలో తేడాలు వంటి అంశాలను సరిచేయడానికే ఈ ప్రక్రియ అని, నోటీసు అందిందని మాత్రమే ఓటు తొలగించబడుతుందనే అపోహలకు తావులేదని కలెక్టర్ స్పష్టం చేశారు. నంద్యాల అర్బన్‌లో అత్యధికంగా 46,741 వ్యత్యాసాలు నమోదయ్యాయని, అనంతరం డోన్, శ్రీశైలం, ఆళ్లగడ్డ నియోజకవర్గాలు ఉన్నాయని వివరించారు. ప్రతి కేసులోనూ నిబంధనల ప్రకారం నోటీసులు జారీ చేసి, సంబంధిత వ్యక్తుల వివరణలు స్వీకరించిన అనంతరమే నిర్ణయం తీసుకుంటామని కలెక్టర్ స్పష్టం చేశారు. మరణం, శాశ్వతంగా వేరే ప్రాంతానికి మారడం, ద్వంద్వ ఓట్లు వంటి అంశాలపై పూర్తి విచారణ అనంతరం పక్కా ఆధారాలతోనే స్పీకింగ్ ఆర్డర్ జారీ చేసి తుది నిర్ణయం తీసుకుంటామని పేర్కొన్నారు. రాజకీయ పార్టీల ప్రతినిధులు కూడా ఓటరు జాబితా పరిశీలించి అర్హులైన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు కల్పించే ప్రక్రియలో సహకరించాలని కలెక్టర్ విజ్ఞప్తి చేశారు.

---

## తడకనపల్లె పంచాయతీ కార్యదర్శిని వెంటనే విధుల నుంచి తొలగించాలి

**కల్లూరు ఎంపీడీవోకు వినతిపత్రం అందజేసిన బీజేపీ, వీహెచ్‌పీ, భజరంగ్‌దళ్, హిందూ సంఘాలు**

**శివాలయం వద్ద బోరు తొలగించి నిర్లక్ష్యం.. సనాతన ధర్మాన్ని అవమానించారని మండిపాటు**



పల్లె వెలుగు కర్నూలు బ్యూరో కల్లూరు మండలం తడకనపల్లె గ్రామ పంచాయతీ కార్యదర్శి (సెక్రెటరీ) ని వెంటనే విధుల నుంచి తొలగించాలని బీజేపీ, విశ్వహిందూ పరిషత్ (వీహెచ్‌పీ), భజరంగ్‌దళ్ తథా స్థానిక హిందూ సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు మంగళవారం కల్లూరు మండల ప్రజాపరిషత్ అధికారి (ఎంపీడీవో) కి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. తడకనపల్లె శివాలయం పక్కన డంపింగ్ యార్డ్‌ను ఏర్పాటు చేయడంతో పాటు, ఆలయం వద్ద ఉన్న బోరును తొలగించి రెండు నెలలు దాటుతున్నా పంచాయతీ కార్యదర్శి పట్టించుకోకపోవడం దారుణమన్నారు. బోరు లేకపోవడంతో శివాలయాన్ని శుభ్రం చేయడానికి, స్వామివారి అభిషేకానికి నీళ్లు లేక స్థానిక భక్తులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. దీనిపై గ్రామానికి చెందిన ప్రజలు ఎన్నిసార్లు మొరపెట్టుకున్నా సెక్రెటరీ ఏమాత్రం స్పందించలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. అంతేకాకుండా, సమస్యను తీర్చమని కోరిన స్థానిక ప్రజలను దుర్భాషలాడుతూ, సనాతన ధర్మాన్ని తీవ్రంగా అవమానపరిచేలా మాట్లాడిన సదరు అధికారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. బాధ్యతారాహిత్యంగా వ్యవహరిస్తున్న కార్యదర్శిని వెంటనే విధి నిర్వహణ నుంచి తొలగించకపోతే ఆందోళన తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో తడకనపల్లె గ్రామవాసులు మహేష్, గొల్ల మధు, వినోద్, చైతన్య, కార్తీక్, బీజేపీ ఓబీసీ మోర్చా రాష్ట్ర నాయకులు చామకూర వీరప్ప, నాయకులు బెస్త ఈరన్న, మధు గౌడ్, రవితేజ, విశ్వహిందూ పరిషత్ నాయకులు సాయి, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## పంటల బీమాకు రైతులు ముందుకు రావాలి.

పల్లె వెలుగు నంద్యాల రూరల్. నంద్యాల మండలంలోని చాబోలు, కానాల గ్రామాల్లో



మంగళవారం మండల వ్యవసాయ అధికారి ప్రసాదరావు ఆధ్వర్యంలో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రైతులకు ప్రధానమంత్రి ఫసల్ బీమా పథకంపై అవగాహన కల్పించారు. ఖరీఫ్‌లో సాగు చేసిన పంటలకు ప్రభుత్వం పంటల బీమా అమలు చేస్తోందని, రైతులు నిర్ణీత ప్రీమియం చెల్లించి బీమాలో నమోదు చేసుకోవాలని సూచించారు. వరి పంటకు ఆగస్టు 15 వరకు, ఇతర పంటలకు జూలై 31 వరకు గడువు ఉన్నందున రైతులు ఆలస్యం చేయకుండా నమోదు చేసుకోవాలని కోరారు. ఎల్‌నినో ప్రభావంతో వర్షపాతం తగ్గే అవకాశాలు ఉన్నందున వరి, మొక్కజొన్నకు బదులుగా మినుము, కంది, పెసర వంటి తక్కువ నీటితో సాగు చేసే పంటలను ఎంచుకోవాలని సూచించారు. అలాగే భూమిలో పచ్చదనం కొనసాగేందుకు పి.ఎం.డి.ఎస్. విత్తనాలను వెదజల్లాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి బాలలింగమయ్య, రైతు సేవా కేంద్రం సిబ్బంది ఝాన్సీ, సుదర్శన్‌తో పాటు పలువురు రైతులు పాల్గొన్నారు.

# పర్యావరణ పరిరక్షణ మనందరి బాధ్యత.

**-జిల్లా న్యాయమూర్తి ఎ వి ఎస్ శ్రీవల్లి.**

ఆదోని (పల్లె వెలుగు): ఆదోని మున్సిపాలిటీ



పరిధిలోని 35వ వార్డు అమరావతి నగర్ కాలనీలో హైస్కూల్ ఆవరణలో ఏర్పాటు చేసిన మహిళా సమావేశానికి జిల్లా కోర్టు న్యాయమూర్తి ఎవిఎస్ శ్రీవల్లి ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా న్యాయమూర్తి శ్రీవల్లి మాట్లాడుతూ ప్రస్తుత సమాజములో మహిళలు పాత్ర చాలా కీలకమైనదని కుటుంబానికి నడపడములో గానీ, సమాజములో జరిగే అన్యాయాలను ఎదిరించడం లో గానీ, సామాజిక సేవా కార్యక్రమాల్లో గాని మహిళలు ముందంజలో ఉండాలని, అలా అన్ని రంగాలలో మహిళలు రాణించాలి అంటే ముందు మీరు సరైన ఆహారం వ్యవహార వ్యాయామాలు చక్కగా పాటించాలని కోరారు. మీరు సరైన ఆహారం తీసుకుంటే మీరు శారీరకంగా దృఢంగా ఉండగలుగుతారని, వ్యాయామం చేయడం ద్వారా మానసిక దృఢత్వం వస్తుందని తద్వారా సమాజము, సంసారము ద్వారా వచ్చే సమస్యలను మానసిక దృఢత్వముతో ఎదుర్కొనే శక్తి వస్తుందని వివరించారు. అలాగే మహిళలు పిల్లలను పెంచేటప్పుడు మగపిల్లలు, ఆడపిల్లలు అనే తారతమ్యాలు పాటించకుండా ఆడపిల్లైన మగ పిల్లవాడు అయిన సమానంగా పెంచడం అలవాటు చేసుకోవాలని. ఈ పోటీ ప్రపంచంలో చదులలోనైన, ఆటపాటలలోనైన, ఉద్యోగాలలో అయిన మగపిల్లలకంటే ఆడపిల్లలు చక్కగా రాణిస్తున్నారు కాబట్టి ఆడపిల్లలకు పెళ్లి వయస్సు రాకుండానే బాల్య వివాహాలు చేయవద్దని అలా చేయడం చట్టరీత్యా నేరమే కాకుండా మన ఆడపిల్లల జీవితాలను మనమే పాడు చేసుకోవడం జరుగుతుందని సమావేశానికి హాజరైన మహిళలకు శ్రీవల్లి గారు వివరించారు. ఆడపిల్లలైన మగపిల్లలైన బాగా చదివించండి వాళ్ళు స్వశక్తితో జీవితంలో స్థిరపడిన తరువాత పెళ్ళిళ్ళు చేయాలని విజ్ఞప్తి చేసారు. అతి ముఖ్యమైన విషయం ఏమిటంటే మన చుట్టూ ఉన్న పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని తద్వారా పర్యావరణాన్ని కాపాడుకోగలమని, పర్యావరణము చక్కగా భవిష్యత్తు తరాలకు మంచి ఆరోగ్యాన్ని ,ఆయుస్సును ఇచ్చిన వారము అవుతామని వివరించారు. మనము సంపాదించే డబ్బులకన్నా ఆరోగ్యం చాలా విలువైనదని కాబట్టి ప్రతి ఒక్కరూ ఇంటి ముందర ఇంటి పెరట్లో చెట్లను నాటడం పెంచడం చెయ్యాలని జిల్లా న్యాయమూర్తి ఎవిఎస్ శ్రీవల్లి మహిళలకు చక్కగా వివరించారు. ఈ కార్యక్రమం కోర్టు న్యాయ సహాకురాలు మేరీ, 35వ అమరావతి నగర్ మాజీ కౌన్సిలర్ వెల్లాల లలితమ్మ, మధుసూదన శర్మ, పరుశురాం, చరణ్, శ్రీనివాస, వీరేష్, ఫాతిమా, చంద్రకళ, ఒకటవ పట్టణ పోలీవారు ఇస్మాయిల్, మొదలైన వారు పాల్గొన్నారు.

## టిడ్కో గృహాలను పరిశీలించిన కమిషనర్.



పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో. నంద్యాల పట్టణంలోని ఎస్ఆర్‌బీసీ ప్రాంతంలో నిర్మించిన టిడ్కో గృహాలను మున్సిపల్ కమిషనర్ బి. శేషన్న మంగళవారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. గృహాల నిర్మాణ స్థితి, పరిసర ప్రాంతాల్లో మౌలిక వసతులు, రహదారులు, డ్రైనేజీ, తాగునీటి సదుపాయాలు తదితర అంశాలను అధికారులతో కలిసి సమీక్షించారు. పెండింగ్‌లో ఉన్న అభివృద్ధి పనులను వేగవంతం చేసి, లబ్ధిదారులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అవసరమైన సౌకర్యాలు కల్పించాలని సంబంధిత అధికారులను కమిషనర్ ఆదేశించారు. గృహాల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడంతో పాటు మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. ఈ పరిశీలనలో మున్సిపల్ ఇంజనీర్ నాగభూషణ రెడ్డి, మున్సిపల్ ఏఈ, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్లు విక్రమ్, శభరీష్, మున్సిపల్ సిబ్బంది తదితరులు కమిషనర్ వెంట పాల్గొన్నారు.

# శాకాంబరిఅలంకారంలో మానసా దేవి



దొర్నిపాడు జులై 28 పల్లెవెలుగు న్యూస్ దొర్నిపాడు గ్రామంలో కొలువై కొలిచేవారికి కొంగుబంగారంగా కోరిన కోరికలు తీర్చే మానసా దేవి అమ్మవారికి మంగళవారం ఆషాడ మాసం, గురు పౌర్ణమి నీ పురస్కరించుకొని శాఖంబరి అలంకారంలో అమ్మవారిని భక్తిశ్రద్ధలతో ప్రజలు భక్తులు అలంకరించారు, అలంకారంలో అమ్మవారు వారికి దర్శనం ఇచ్చారని పురోహితులు దోరణాల శ్రీధర్ శర్మ తెలిపారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆషాడ మాసంలో మానసా దేవి అమ్మవారిని కూరగాయలు ఆకుకూరలతో శాకంబరీ దేవిగా అలంకరించి పూజలు చేస్తే గ్రామము, ప్రజలు సుఖ సంతోషాలతో అష్ట ఐశ్వర్యాలతో పాడిపంటలతో సుఖంగా ఉంటారని ప్రతీతి అన్నారు, అమ్మవారిని అలంకరించి పూజలు చేయడం వలన వర్షాలు పడి బంగారు పంటలు పండుతాయి అన్నారు అమ్మవారి పూజల్లో పాల్గొని అమ్మవారి కరుణాకటాక్షానికి పాత్రులు కాగలరని కోరారు

## నారా లోకేష్ ముఖ్యమంత్రి చేయాలని నూర్ అహ్మద్ విజ్ఞప్తి.

- ఆదోని సమాజ సేవకుడు నూర్ అహ్మద్.



ఆదోని (పల్లె వెలుగు): చంద్రబాబు నాయుడు రాష్ట్ర, కూటమి మరియు తెలుగుదేశం పార్టీ భవిష్యత్ దృష్ట్యా యువ నాయకులు,రాష్ట్ర కేబినెట్ మంత్రి మరియు ప్రజలు మరియు పార్టీలో విశేషమైన ప్రజాదరణ ఉన్న నాయకులు అయినటువంటి నారా లోకేష్ ముఖ్యమంత్రి పదవి బాధ్యతలు అప్పగించడానికి ఇదే సరైన సమయం అని నేను భావిస్తున్నాను. గతంలో దాదాపు నలభై అయిదు సంవత్సరాల వయసులో నారా చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించి అద్భుతమైన పాలన అందించారు జాతీయ అంతర్జాతీయ స్థాయిలో ఖ్యాతి పొందారు కాబట్టి నారా లోకేష్ కూడా ప్రస్తుతం నలభై నాలుగేళ్ల వయసులో ముఖ్యమంత్రి పదవి చేపట్టి ఆయనకూడా ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ప్రజలకు మంచి పరిపాలన అందించగలరని విశ్వాసిస్తున్నాను. తండ్రికి తగ్గ తనయుడిగా తాతకు తగ్గ మనవడిగా నారా లోకేష్ ముఖ్యమంత్రి పదవికి న్యాయం చేయగలరనటంలో మరో మూడు దశాబ్దాల పాటు తనదైన శైలిలో రాజకీయాలు చేస్తూ ప్రజలను పార్టీని ముందుకు తీసుకు వెళ్లే సూచనలు స్పష్టంగా కనిపిస్తున్నాయి. ఆలస్యం అమృతం విషం కావున చంద్రబాబు నాయుడు ఆలస్యం చేయకుండా నారా లోకేష్ ముఖ్యమంత్రి చేసి ఆంధ్ర ప్రదేశ్ ప్రజలకు కొత్త నాయకత్వం అందించాలని విజ్ఞప్తి చేస్తున్నాను.

## విశ్వ హిందూ పరిషత్ రాష్ట్ర అధ్యక్షులు యర్రం విష్ణు వర్ధన్ రెడ్డి సన్మానం

నంద్యాల ప్రతినిధి. జూలై 28. (పల్లె వెలుగు ):ఒక సామాన్య రైతు కుటుంబంలో కీ శే



యర్రం సదా శివారెడ్డి మరియు రామ లక్ష్మమ్మ దంపతులకు జన్మించి విజయవంతమైన వ్యాపార వేత్తగా , బాల్యం లోనే స్వయం సేవక్ గా , ఉత్తమ భర్తగా, ఆదర్శ తండ్రిగా , గొప్ప నాయకుడిగా , విలువైన స్నేహితుడిగా అందరి మన్ననలను పొందుతూ ప్రస్తుతం భారత మాత సేవా సమితి ఉపాధ్యక్షులు సేవలందిస్తున్న యర్రం విష్ణు వర్ధన్ రెడ్డి విశ్వ హిందూ పరిషత్ రాష్ట్ర అధ్యక్షులు గా నియమితులవడం మన నంద్యాల వాసులందరికీ గర్వ కారణమని భరతమాత సేవా సమితి అధ్యక్షులు గోళ్ల సుదర్శనం తెలిపారు.భారతమాత దేవాలయం అభివృద్ధిలో కూడా వారి కృషి ఎనలేనిదని పేర్కొంటూ ఈ సందర్భంగా వారిని భారత మాత సేవా సమితి తరుపున ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో భారత మాత సేవా సమితి ప్రధాన కార్యదర్శి సముద్రాల మధుసూదన రావు , సమన్వయ కార్యదర్శి పోలేపల్లి సందీప్ , మేడా రామకృష్ణ , వెంకటేశ్వర బాబు మరియు సభ్యులు పాల్గొన్నారు.

## గడివేముల మండలంలో ఘనంగా ప్రారంభమైన 'డోర్ టు డోర్' ప్రచారం




గడివేముల పల్లె వెలుగు దినపత్రిక మండలం లోని గ్రామంలో కూటమి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'ఇంటింటికీ ప్రచారం (డోర్ టు డోర్)' కార్యక్రమం ఈరోజు ప్రారంభమైంది. ఎమ్మెల్యే లిశ్రీమతి గౌరు చరిత గారి, శ్రీ వంగా శ్రీనివాస్ రెడ్డి గారి,సత్యం రెడ్డి. పాణ్యం మార్కెట్ ఛైర్మెన్ అంగజాలా కృష్ణుడు.మండల కన్వీనర్ దిలీప్ రెడ్డి గారి ఆదేశాల మేరకు, టీడీపీ పార్టీ కార్యాలయం సూచనలతో గ్రామ నాయకులు ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. ఇందులో భాగంగా నాయకులు, కార్యకర్తలు ప్రతి ఇంటికీ వెళ్లి, ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ టిడిపి సీనియర్ నాయకుడు మరియు లిరాచమళ్ళ శ్రీనివాసులు. నగిరి వెంకటేశ్వర్లు. మిద్దె పరమేష్ నాయుడు. మిద్దె శ్రీను. మోతుకూరు శ్రీను.. నగిరి వెంకటరమణ. =. శివ శంకర్. సిద్దేం రఘు. సిద్దేం శ్రీను. =. రామకృష్ణుడు లి చురుగ్గా పాల్గొన్నారు. సిద్దేం ప్రసాద్.లికుమ్మరి కొండయ్య తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. పార్టీ ఆదేశాల మేరకు చేపట్టిన ఈ కార్యక్రమాన్ని గ్రామ నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో విజయవంతం చేశారు.

# వన్ మంత్ - ఫోర్ విజిట్' లో స్వీకరించిన అర్జీలను నాణ్యతతో త్వరితగతిన పరిష్కరించండి.

- ప్రజా అర్జీల పరిష్కారంలో జాప్యానికి తావులేదు.
- జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా.



పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో. వన్ మంత్ - ఫోర్ విజిట్' లో స్వీకరించిన అర్జీల పరిష్కారంలో జాప్యానికి తావులేకుండా, ప్రతి ఫిర్యాదును నాణ్యతతో పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి "వన్ మంత్ - ఫోర్ విజిట్" కార్యక్రమంలో భాగంగా ఆళ్లగడ్డ నియోజకవర్గంలోని అన్ని మండలాలు, శ్రీశైలం నియోజకవర్గ పరిధిలోని ఆత్మకూరు, మహానంది, వెలుగోడు మండలాల్లో స్వీకరించిన ప్రజా అర్జీల పరిష్కార పురోగతిపై జిల్లాధికారులు, మండల స్థాయి అధికారులతో కలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి సమీక్షించారు. ఈ సమావేశంలో పీజీఆర్ఎస్ నోడల్ అధికారి ఉమామహేశ్వరి తదితర అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఆళ్లగడ్డ నియోజకవర్గ పరిధిలో ఇప్పటివరకు



మొత్తం 2,074 ప్రజా అర్జీలు స్వీకరించగా, వాటిలో 1,621 అర్జీలను పరిష్కరించారని, ఇంకా 453 అర్జీలు పరిష్కరించాల్సి ఉందని తెలిపారు. అదేవిధంగా, శ్రీశైలం నియోజకవర్గ పరిధిలోని ఆత్మకూరు, వెలుగోడు, మహానంది మండలాల్లో గత మూడు వారాలుగా నిర్వహించిన కార్యక్రమంలో మొత్తం 929 ప్రజా అర్జీలు అందాయని తెలిపారు. వాటిలో 417 అర్జీలను పరిష్కరించగా, 512 అర్జీలు పెండింగ్‌లో ఉన్నాయని కలెక్టర్ పేర్కొన్నారు.

రెవెన్యూ, సర్వే సంబంధిత ప్రజా వినతులను తహసీల్దార్లు బాధ్యతాయుతంగా, నిబంధనలకు అనుగుణంగా సకాలంలో పరిష్కరించాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రజల నుంచి వచ్చే ఫిర్యాదులను నిర్లక్ష్యం చేయకుండా, ప్రతి వినతిపై క్షేత్రస్థాయిలో పరిశీలన చేసి పారదర్శకంగా పరిష్కారం చూపాలని సూచించారు. ఇళ్ల స్థలాల కేటాయింపుకు సంబంధించి గత నెలలో జారీ అయిన ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు చర్యలు చేపట్టాలని తహసీల్దార్లను ఆదేశించారు. గ్రామీణ ప్రాంతాల్లో 3 సెంట్లు, పట్టణ ప్రాంతాల్లో 2 సెంట్ల ఇళ్ల స్థలాలు కోరుతున్న దరఖాస్తుదారులు ప్రభుత్వం నుంచి తదుపరి మార్గదర్శకాలు వెలువడే వరకు వేచి ఉండాల్సి ఉంటుందని స్పష్టం చేశారు. వెలుగోడు మండలంలో ఇళ్ల స్థలాలకు సంబంధించి 110 వినతులు అందినట్లు కలెక్టర్ తెలిపారు. పెన్షన్లకు సంబంధించిన దరఖాస్తులను అర్హత, అనర్హత ప్రమాణాలను ప్రజలకు స్పష్టంగా వివరించి అపోహలకు తావు లేకుండా అవగాహన కల్పించాలని అధికారులను ఆదేశించారు.

పెండింగ్‌లో ఉన్న అన్ని అర్జీలను శాఖల వారీగా, సమస్యల స్వభావాన్ని బట్టి సంబంధిత అధికారులు నాణ్యమైన పరిష్కారం అందించి పూర్తిస్థాయిలో క్లియర్ చేయాలని తహసీల్దార్లు, ఎంపీడీవోలు మరియు సంబంధిత జిల్లా అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ప్రజల నుంచి వచ్చిన ప్రతి అర్జీకి ప్రాధాన్యతనిస్తూ, సమస్యల పరిష్కారంలో బాధ్యతాయుతంగా వ్యవహరించాలని, అర్జీదారులకు సంతృప్తికరమైన సేవలు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని కలెక్టర్ స్పష్టం చేశారు.

## మంత్రి నారా లోకేష్ వెంటనే రాజీనామా చేయాలి : మార్గాని భరత్ రామ్

రాజమహేంద్రవరం, జూలై 28 డిఎస్సీ రీయింబర్స్మెంట్ బకాయిల విడుదలపై జులై 28





నియామకాల్లో భారీ అక్రమాలు జరిగాయని, వీటికి నైతిక బాధ్యత వహిస్తూ విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ వెంటనే రాజీనామా చేయాలని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జాతీయ అధికార ప్రతినిధి, రాజమండ్రి మాజీ పార్లమెంట్ సభ్యులు, సిటీ నియోజకవర్గ ఇన్ ఛార్జ్ మార్గాని భరత్ రామ్ డిమాండ్ చేశారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కేంద్ర కార్యాలయం పిలుపు మేరకు డిఎస్సీ అక్రమాలు, నీట్ పరీక్షల లోపాలు, నిరుద్యోగ భృతి, ఫీజు మంగళవారం పార్టీ యువజన, విద్యార్థి విభాగాల ఆధ్వర్యంలో నిరసన ర్యాలీ నిర్వహించారు. వీఎల్ పురం మార్గాని ఎస్టేట్స్ వద్ద ర్యాలీని పోలీసులు అడ్డుకోవడంతో తీవ్ర తోపులాట, ఉద్రిక్తత చోటుచేసుకుంది. అనంతరం ఆర్టీసీ కాంప్లెక్స్ మీదుగా తాడితోట వరకు చేరుకుని నాయకులు ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా మార్గాని భరత్ రామ్ మాట్లాడుతూ డిఎస్సీ స్పోర్ట్స్ కోటా పోస్టులను ఒక్కొక్కటి 15 లక్షల రూపాయలకు అమ్ముకున్నారని ఆరోపించారు. అక్రమాలపై సీబీఐ విచారణ జరిపించాలని, నిరుద్యోగ భృతి, ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలు తక్షణమే చెల్లించాలని డిమాండ్ చేశారు. పోలీసులు అక్రమ కేసులు పెట్టి వేధిస్తే న్యాయస్థానాల ద్వారా ఎదుర్కొంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ యువజన విభాగం నగర అధ్యక్షుడు బిల్డర్ చిన్నా, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అరె చిన్ని, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి గుర్రం గౌతమ్, జిల్లా మహిళా అధ్యక్షురాలు మార్తి లక్ష్మి, సంకిస భవానీ ప్రియ, నగర మహిళా అధ్యక్షురాలు పోలు విజయలక్ష్మి, దాసి వెంకట్రావు, రొక్కం త్రినాథ్, నల్లా రామాంజనేయులు, మజ్జి అప్పారావు, కాటం రజనీకాంత్, బూడిద శరత్ కుమార్, ముప్పన శ్రీను, మార్తి నాగేశ్వరరావు, మార్గాని రాము, నందం స్వామి, అందనాపల్లి సత్యనారాయణ, సుభాని, దూర్వాసుల సత్యనారాయణ, సుందర్ సింగ్, గుడాల ఆదిలక్ష్మి, గుడాల ప్రసాద్, గుత్తుల భాస్కర్, సేపేని మునీశ్వరరావు, అనంతలక్ష్మి, వట్టికూటి కృష్ణవేణి, అనూరాధ తదితరులు పాల్గొన్నారు

## మంత్రి నారా లోకేష్ రాజీనామా చేయాలి

వైసీపీ యువజన, విద్యార్థి విభాగాల డిమాండ్



అమలాపురం, జూలై 28 విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కేంద్రమైన అమలాపురంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ యువజన, విద్యార్థి విభాగాల అధ్యక్షులు పిల్లి సూర్య ప్రకాష్, మిండగుదిటి శిరీష్ ఆధ్వర్యంలో భారీ నిరసన ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముమ్మిడివరం నియోజకవర్గ కోఆర్డినేటర్, మాజీ శాసనసభ్యులు పొన్నాడ వెంకట సతీష్ కుమార్, రాష్ట్ర యువజన విభాగం అధ్యక్షులు జక్కంపూడి రాజా ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర యువజన విభాగం అధికార ప్రతినిధి ఉంగరాల సంతోష్ మాట్లాడుతూ మెగా డిఎస్సీ నిర్వహణలో జరిగిన అవకతవకలకు నైతిక బాధ్యత వహిస్తూ మంత్రి నారా లోకేష్ రాజీనామా చేయాలని, బాధ్యులైన అధికారులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. నీట్ పరీక్ష పత్రాల లీకేజీ, డిఎస్సీ అవకతవకల వల్ల నష్టపోయిన నిరుద్యోగులకు న్యాయం చేయాలని, ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేసి నిరుద్యోగ భృతి అమలు చేయాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఐటీ విభాగం అధ్యక్షులు తోరం గౌతం రాజ్, విద్యార్థి విభాగం జోనల్ ఇంచార్జీ జిల్లెళ్ళ రమేష్, జిల్లా యువజన విభాగం ఉపాధ్యక్షులు గంటి సుధాకర్, జిల్లా విద్యార్థి విభాగం ఉపాధ్యక్షులు పందిరిపల్లి అమర్, నియోజకవర్గ యువజన విభాగం అధ్యక్షులు నడింపల్లి సందీప్ వర్మ, నియోజకవర్గ విద్యార్థి విభాగం, సోషల్ మీడియా అధ్యక్షులు పందిరిపల్లి రాజేష్, తాళ్లరేవు మండల యువజన, విద్యార్థి నాయకులు గునిపే విష్ణు, పాము మధు, గంటా దిలీప్, బళ్ల దుర్గాప్రసాద్, అల్లంపల్లి వెంకట రమణ, పితాని నవీన్, బళ్ల సుమన్ తదితరులు పాల్గొన్నారు

## కాకినాడలో వైఎస్సార్‌సీపీ యువజన, విద్యార్థి విభాగాల భారీ నిరసన ర్యాలీ... నారా లోకేష్ రాజీనామాకు డిమాండ్!

కాకినాడ, జూలై 28 డీఎస్సీ నియామకాల్లో జరిగిన అక్రమాలు, ఫీజు





రీయింబర్స్‌మెంట్ బకాయిల విడుదల, నిరుద్యోగ భృతి అమలు మరియు దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన నీట్ పేపర్ లీకేజీ అంశాలపై కాకినాడ జిల్లా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ యువజన మరియు విద్యార్థి విభాగాల ఆధ్వర్యంలో ఈరోజు భారీ నిరసన ర్యాలీ నిర్వహించారు.విద్యార్థులు మరియు నిరుద్యోగుల సమస్యలను పరిష్కరించడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ఆరోపిస్తూ వైఎస్సార్‌సీపీ నాయకులు హోరెత్తించారు. ఈ ఆందోళన కార్యక్రమంలో డీఎస్సీ నియామకాల్లో నెలకొన్న అక్రమాలకు నైతిక బాధ్యత వహిస్తూ విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ తక్షణమే తన పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు.ఆందోళన వివరాలు మరియు ముఖ్య డిమాండ్లు ఈ భారీ నిరసన కార్యక్రమంలో భాగంగా వైఎస్సార్‌సీపీ నాయకులు మరియు కార్యకర్తలు కాకినాడ ప్రధాన వీధుల గుండా ప్రదర్శనగా వెళ్లి ప్రభుత్వ తీరుపై తీవ్ర నిరసన వ్యక్తం చేశారు. డీఎస్సీ నియామక ప్రక్రియలో జరుగుతున్న అవకతవకలు, అక్రమాలను తక్షణమే అరికట్టాలని మరియు బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ అక్రమాలకు నైతిక బాధ్యత వహిస్తూ మంత్రి నారా లోకేష్ రాజీనామా చేయాలని పట్టుబట్టారు.విద్యార్థుల భవిష్యత్తును అంధకారంలోకి నెట్టేస్తున్న ఫీజు రీయింబర్స్‌మెంట్ మరియు వసతి దీవెన బకాయిలను వెంటనే విడుదల చేయాలని కోరారు.నిరుద్యోగ భృతి అమలు: ఎన్నికల సమయంలో యువతకు ఇచ్చిన హామీ మేరకు ప్రతి నిరుద్యోగికి నెలానెలా నిరుద్యోగ భృతిని తక్షణమే చెల్లించాలని డిమాండ్ చేశారు.



# నంద్యాలలో హోరెత్తిన

# వైఎస్సార్‌సీపీ డీఎస్సీ నిరసన ర్యాలీ.

● నంద్యాలలో హోరెత్తిన వైఎస్సార్‌సీపీ నిరసన ర్యాలీ! శ్రీనివాస సెంటర్ డా.వైఎస్సార్ విగ్రహం ఎదుట వద్ద కిక్కిరిసిన విద్యార్థులు, నిరుద్యోగులు. ● మెగా డీఎస్సీలో అక్రమాలపై సి బి ఐ విచారణ జరిపించాలి: వైఎస్సార్‌సీపీ డిమాండ్. ● మంత్రి నారా లోకేష్ తక్షణమే రాజీనామా చేయాలి: కాటసాని రాంభూపాల్ రెడ్డి మండిపాటు.






పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో. నంద్యాలలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ విద్యార్థి విభాగం చేపట్టిన నిరసన ర్యాలీ హోరెత్తింది. మెగా డీఎస్సీ నిర్వహణలో భారీగా అక్రమాలు జరిగాయని ఆరోపిస్తూ విద్యార్థులు, నిరుద్యోగులు పెద్ద ఎత్తున రోడ్లపైకి వచ్చారు. వైఎస్సార్‌సీపీ జిల్లా కార్యాలయం నుంచి శ్రీనివాస సెంటర్ వరకు సాగిన ఈ ర్యాలీలో వేలాది మంది పాల్గొనడంతో శ్రీనివాస సెంటర్‌లోని డాక్టర్ వైఎస్సార్ విగ్రహం ప్రాంగణం జనసందోహంతో కిక్కిరిసిపోయింది. ముందుగా వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన పార్టీ నాయకులు, అనంతరం కూటమి ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. మెగా డీఎస్సీలో జరిగిన అవకతవకలకు బాధ్యత వహిస్తూ విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ తక్షణమే రాజీనామా చేయాలని వైఎస్సార్‌సీపీ డిమాండ్ చేసింది. డీఎస్సీ నియామకాలపై తక్షణమే సీబీఐ విచారణ జరిపించాలని కోరింది. ఈ నిరసన కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నంద్యాల జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డితో పాటు ఎమ్మెల్సీ ఇస్సాక్ బాష, మాజీ ఎంపీ పోచా బ్రహ్మానంద రెడ్డి, మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి, మార్క్ ఫెడ్ మాజీ ఛైర్మన్ పీపీ నాగిరెడ్డి, నియోజకవర్గ పరిశీలకుడు సూర్యనారాయణ రెడ్డి, జిల్లా విద్యార్థి విభాగం అధ్యక్షుడు గుండం నాగేశ్వర రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, సురేష్, చంద్రశేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా వైఎస్సార్‌సీపీ నంద్యాల జిల్లా అధ్యక్షుడు మాజీ ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి, ఎమ్మెల్సీ ఇసాక్ బాష, మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి, నంద్యాల పరిశీలకుడు సూర్యనారాయణ రెడ్డి,ఈ కార్యక్రమంలో రాష్ట్ర మహిళా విభాగం సెక్రటరీ శశికళ రెడ్డి మా మాజీ మున్సిపల్ చైర్మన్ మాబున్నీసా, నంద్యాల జిల్లా విద్యార్థి విభాగం అధ్యక్షుడు సురేష్ , నంద్యాల జిల్లా కమిటీ జిల్లా వైసీ జిల్లా వైసీపీ సోమశేఖర్ రెడ్డి, వైసీపీ జిల్లా అధికార ప్రతినిధి అనిల్ అమృతరాజ్ మున్సిపల్ వింగ్ అధ్యక్షుడు టైలర్ శివ సాయి రామ్ రెడ్డి,నంద్యాల జిల్లానంద్యాల ఎస్టీ సెల్ సెక్రెటరీశంకర్ నాయక్ అసెంబ్లీ యూత్ అధ్యక్షుడు శ్రీనివాసులు పాల్గొన్నారు మాట్లాడుతూ... వైఎస్సార్‌సీపీ విద్యార్థి సంఘాల ఆద్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టడం జరిగిందన్నారు. మెగాడీఎస్సీలో అర్హత కలిగిన నిరుద్యోగ యువతకు అన్యాయం జరిగిందని ఆరోపించారు. ఇటీవల ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద విద్యార్థులు ఒక్కసారి పెద్ద ఎత్తున తరలి వచ్చి ఉద్యమాన్ని చేపట్టి నీట్ లీక్ కు భాద్యులైన కేంద్ర మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ ను రాజీనామా చేసే వరకు పోరాటాన్ని ఆపలేదని గుర్తు చేశారు. అలాగే ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో నిర్వహించిన డీఎస్సీ నియామకాల్లో జరిగిన అవకతవకలపై బాధ్యతవహించి విద్యాశాఖ మంత్రి నారాలోకేష్ రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. అదే విధంగా సీబీఐ విచారణ చేపట్టాలని కోరారు. టెట్లో అర్హత లేకపోయినా కనీసం డిగ్రీ పాస్ కాకపోయినా టీచర్ ఉద్యోగాలను స్పోర్ట్స్ కోటాలో ఉద్యోగాలు కల్పించారని ఆరోపించారు. అర్హతలు ఉన్నవారికి ఉద్యోగాలు కల్పించలేదని వారికి అన్యాయం చేశారని విమర్శించారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా ప్రజలను మోసం చేశారని ఆరోపించారు. ఎస్సీఆర్టీ మార్గదర్శకాల ద్వార డీఎస్సీ నిర్వహించడం జరుగుతుందని, అయితే అందులో ఔట్ సోర్సింగ్ ఉద్యోగి అయిన నవీన్ అనే వ్యక్తి ఎన్.సీ తీసుకోకుండా డీఎస్సీ పరీక్షవ్రాసి స్టేట్ ఫస్ట్ ర్యాంక్ సాధించాడని, కంప్యూటర్ ఆపరేటర్ అయిన ఈ వ్యక్తి స్టేట్ ఫస్ట్ ఏలా వస్తాడని సూటిగా ప్రశ్నించారు. 420 టీచర్ ఉద్యోగాలను అర్హత లేని వారికి స్పోర్ట్స్ కోటాలో ఇవ్వడం జరిగిందని ఆరోపించారు. విద్యార్థుల, యువత శక్తిని మంత్రి లోకేష్ తక్కువ అంచనా వేస్తున్నారని, జంతర్ మంతర్లో జరిగిన ఉద్యమాలే తార్కాణం అని ఢిల్లీ కోటను బద్దలు కొట్టి వారి న్యాయమైన డిమాండ్లను సాధించారని పేర్కొన్నారు. మంత్రి నారాలోకేష్ రాజీనామా చేసేవరకు ఈ పోరాటాలు ఆగవని హెచ్చరించారు.

## ఫలరూపిణిగా శ్రీ కామేశ్వరి అమ్మవారి దర్శనం





మహానంది, పల్లె వెలుగు మహానంది పుణ్యక్షేత్రంలో శ్రీ కామేశ్వరి దేవి అమ్మవారు ఫలరూపిణిగా భక్తులకు దర్శనమిచ్చారు. మంగళవారం ఆషాడ మాసాన్ని పురస్కరించుకుని నిర్వహిస్తున్న శాఖాంబరి అలంకరణలలో భాగంగా రెండవ రోజు అమ్మవారిని పలు రకాల పండ్లతో అలంకరించారు. ఆలయ ఈవో ఎన్. శ్రీనివాసరెడ్డి పర్యవేక్షణలో వేద పండితులు వేద మంత్రాలతో అమ్మవారికి విశేష పూజలు నిర్వహించారు. వేద పండితులు రవిశంకర్ అవధాని, నాగేశ్వర శర్ములు వేద మంత్రాలతో అర్చకులు మణికంఠ శర్మ ఈవో శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో అమ్మవారికి పంచామృత అభిషేకాలు, అర్చనలు నిర్వహించారు. బుక్కాపురానికి చెందిన దాతల మానుకొండ సుబ్బయ్య,శంకరమ్మ,మానుకొండ కిషోర్ ల సహకారంతో తెచ్చిన పలు రకాల పండ్లను అమ్మవారితోపాటు ఆలయ ప్రాంగణం అంతా అలంకరించారు. అమ్మవారి అలంకారం భక్తులను ఆకట్టుకుంది. విశేష పూజలను నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి స్వామి అమ్మవార్లను దర్శించుకున్నారు.

## సమరత సేవ ఫౌండేషన్ కొలిమిగుండ్ల కేంద్ర కన్వీనర్‌గా అడ్వకేట్ దస్తగిరి నియామకం




కొలిమిగుండ్ల (పల్లె వెలుగు న్యూస్ )రిపోర్టర్ మహేష్ :- సమరసత సేవా ఫౌండేషన్ ఆధ్వర్యంలో కర్నూలు విభాగ్ మండల కన్వీనర్ల అభ్యాస వర్గం 2026 జూలై 25, 26 తేదీలలో కర్నూలు జిల్లా ఓర్వకల్లు శ్రీ జీవేశ్వర స్వామి వారి పురాతన దేవాలయంలోవిజయవంతంగా నిర్వహించబడింది. ఈ సందర్భంగా సంస్థ విస్తరణ మరియు హైందవ సమాజసేవాకార్యక్రమాలను మరింత బలోపేతం చేయాలనే ఉద్దేశంతో 2026 జూలై 27న కొలిమిగుండ్ల మండలంలోని ఇటిక్యాల గ్రామానికి చెందిన అడ్వకేట్ ఎం. దస్తగిరిని కొలిమిగుండ్ల కేంద్ర కన్వీనర్‌గా నియమించడం జరిగింది. ఈ సందర్భంగా సంస్థ నాయకులు మాట్లాడుతూ, సమరసత భావన, సామాజిక ఐక్యత, సేవా కార్యక్రమాలు మరియు సంస్థ లక్ష్యాలను గ్రామ స్థాయి నుండి ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు నూతన బాధ్యతలను,సమర్ధవంతంగా,నిర్వహించాలని,ఆకాంక్షించారు.అడ్వకేట్ ఎం. దస్తగిరి తనపై ఉంచిన నమ్మకానికి సంస్థ పెద్దలకు కృతజ్ఞతలు తెలియజేస్తూ, సమరసత సేవా ఫౌండేషన్ ఆశయాల సాధనకు పూర్తి స్థాయిలో కృషి చేస్తానని తెలిపారు.

# సదా ప్రజల సేవలో కూటమి గౌతమ్.

**కూటమి ప్రభుత్వ రెండేళ్ల పాలన సందర్భంగా ప్రచార కార్యక్రమంలో యువ నాయకులు సిద్ధార్థ నాయుడు.**





ఆదోని (పల్లె వెలుగు): ఈరోజు ఆదోని పట్టణంలోని 41వ వార్డు, శుక్రవారం పేటలో కూటమి ప్రభుత్వం రెండేళ్ల పాలన విజయోత్సవాల సందర్భంగా చేపట్టిన డోర్ టు డోర్ ప్రచార కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమం ఆదోని నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్‌చార్జ్, మాజీ శాసనసభ్యులు మీనాక్షి నాయుడు ఆదేశాల మేరకు జరిగింది. టిడిపి సీనియర్ నాయకులు ఉమాపతి నాయుడు కుమారుడు, యువ నాయకుడు సిద్దార్థ నాయుడు ఈ కార్యక్రమంలో పాల్గొని ఇంటింటికీ వెళ్లి ప్రజలను కలుసుకున్నారు. ఈ సందర్భంగా యువ నాయకుడు సిద్దార్థ నాయుడు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన గత రెండు సంవత్సరాల్లో ప్రజా సంక్షేమం, అభివృద్ధి, పారదర్శక పాలనకు అత్యంత ప్రాధాన్యత ఇచ్చిందన్నారు. ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేస్తూ ప్రతి వర్గానికి మేలు జరిగేలా ప్రభుత్వం కృషి చేస్తోందని తెలిపారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించేందుకు ఈ డోర్ టు డోర్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని చెప్పారు. ప్రజల నుంచి కూటమి ప్రభుత్వానికి విశేష ఆదరణ లభిస్తోందని, ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలపై ప్రజలు సానుకూలంగా స్పందిస్తున్నారని పేర్కొన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో రాష్ట్రం అభివృద్ధి పథంలో ముందుకు సాగుతోందని, ఇదే ఉత్సాహంతో ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించేందుకు కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని సిద్ధార్థ నాయుడు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు జిందే శంకర్, యువరాజ్, శ్రీరాములు, హుసేని, నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

# పాండవుగల్లు ప్రజలకు ఇచ్చిన హామీని నేర్చుకోవాలి.

**నారా లోకేష్ పాండవగల్లు పెద్ద చెరువు సమస్యను పరిష్కరిస్తానని ఇచ్చిన హామీని నెరవేర్చండి. పాండవగల్ ప్రజల నిరసన**





ఆదోని (పల్లె వెలుగు): పాండవగల్లు పెద్ద చెరువు సమస్యను పరిష్కరిస్తానని యువగళం పాదయాత్రలో హామీ ఇచ్చిన నారా లోకేష్ మా పెద్ద చెరువు సమస్యను పరిష్కరించాలని కోరుతూ ఆదోని మాధవరం రోడ్డుపై పాండవగల్లు దగ్గర ప్రజలతో కలిసి నిరసన తెలియజేయడం జరిగింది.

ఈ సందర్భంగా సిపిఎం పార్టీ మండల కార్యదర్శి లింగన్న మాట్లాడుతూ గత 13 సంవత్సరాలుగా హైకోర్టులో పెండింగ్లో ఉన్న పాండవగల్ పెద్ద చెరువు సమస్యను అధికారంలోకి వచ్చిన వెంటనే పరిష్కరిస్తానని హామీ ఇచ్చిన నారా లోకేష్ రేపు ఆదోనికి వస్తున్న సందర్భంగా మా సమస్యపై స్పష్టమైన హామీ ఇచ్చి సమస్యను పరిష్కరించాలని కోరుతూ

సిపిఎం పార్టీ పాండవగల్ గ్రామ శాఖ ల ఆధ్వర్యంలో నిరసన తెలియజేశారు. మీరు గతంలో ఇచ్చిన హామీని నిలబెట్టుకోకపోతే రాబోయే కాలంలో తగిన గుణపాఠం చెబుతామని హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు కే మారయ్య, పి .ఈరన్న, మాజీ వైస్ సర్పంచ్ జే.తిక్కయ్య, రామాంజనేయ, కే హనుమంతు, సిపిఎం పార్టీ మండల కార్యదర్శి వర్గ సభ్యులు జే రామాంజనేయులు, మండల నాయకులు కే.పాండురంగ, శాఖా కార్యదర్శులు కే గోవిందు, అనీఫ్ బాషా, నర్సిరెడ్డి భీమాంజనేయులు, తాయప్ప, తాయన్న హనుమంత రెడ్డి, కొండయ్య, రమేష్, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు కె.హుసేని, డీజే నర్సిరెడ్డి, మంజు, పాండవగల్ గ్రామ విద్యా కమిటీ చైర్మన్ ూ. తాయన్న డివైఎఫ్ఐ సీనియర్ నాయకులు ఎస్ రామంజీ నేయులు, గ్రామ అధ్యక్ష కార్యదర్శులు కె. వీరేష్, కె .వీరంజి, మండల నాయకులుమోహన్ రెడ్డి, గ్రామ నాయకులు భాస్కర్, ం.తాయాన్న, కే రామకృష్ణ అన్వర్ భాష తదితరులు పాల్గొన్నారు

Printed and published by M.Mahesh babu on behaly of m/s mahesh publications # 13-36A, Nelliveedhi, Nandyal District, Nadyal printed at sai Aishwayam Apartment, Near Bharatha Matha Temple B-Block, Flat no 105, Tekke, Nandyal (Dist) AP pin-code 518501 EDITOR; M Mahesh Babu RNI No: APTEL/2012/46499Phone No :-9849499960,9059696959 Email id: Pallevelugunews9@gmail.com